జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ? ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 271 | హైదరాబాద్, జులై 22 శుక్రవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



## భారత నూతన రాష్ట్రపతిగా...
# ద్రౌపది ముర్ము
## భారీ మెజార్టీతో విజయం

ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి : భారత 15వ రాష్ట్రపతిగా ఆమె జులై 26న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. భారత దేశానికి ఆమె రెండో మహిళా రాష్ట్రపతి. గిరిజన సామాజిక వర్గం నుంచి అత్యున్నత రాజ్యాంగ పదవికి ఎన్నికైన మొట్ట మొదటి వ్యక్తిగా ద్రౌపది ముర్ము చరిత్ర సృష్టించారు. భారత నూతన రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ఎన్నికయ్యారు. విపక్షాల ఉమ్మడి అభ్యర్థి యశ్వంత్ సిన్హా పై భారీ మెజార్టీతో ఆమె విజయం సాధించారు. భారత 15వ రాష్ట్రపతిగా ఆమె జులై 26న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. భారత దేశానికి ఆమె రెండో మహిళా రాష్ట్రపతి. గిరిజన సామాజిక వర్గం నుంచి అత్యున్నత రాజ్యాంగ పదవికి ఎన్నికైన మొట్ట మొదటి వ్యక్తిగా ద్రౌపది ముర్ము చరిత్ర సృష్టించారు. భారత రాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భంగా ఆమెకు ప్రధాని మోదీతో పాటు కేంద్రమంత్రులు, ఎంపీలు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీ స్వయంగా ఆమె ఇంటికి వెళ్లి శుభాంకాంక్షలు చెప్పారు. విపక్షాల ఉమ్మడి అభ్యర్థి యశ్వంత్ సిన్హాపై ఆమె భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఇప్పటి వరకు మూడు రౌండ్ల ఫలితాలు వచ్చాయి. ఈ మూడు రౌండ్లలోనూ ద్రౌపది ముర్ము స్పష్టమైన ఆధిక్యం కనబరిచారు. మూడో రౌండ్ పూర్తయ్యే సరికి.. ద్రౌపది ముర్ముకు 50శాతానికిపైగా ఓట్లు రావడంతో.. ఆమె విజయం సాధించినట్లయింది. మూడో రౌండ్ వరకు ద్రౌపది ముర్ముకు 2,161 ఓట్లు పడ్డాయి. యశ్వంత్ సిన్హాకు 1058 మంది సభ్యులు ఓటు వేశారు. ద్రౌపది ముర్ముకు వచ్చిన ఓట్ల విలువ 5,77,777 కాగా.. యశ్వంత్ సిన్హాకు వచ్చిన ఓట్ల విలువ 2,61,062గా ఉంది. మూడో రౌండ్ పూర్తయ్యే సరికి ముర్ముకు 53.18 శాతం ఓట్లు సాధించారు. యశ్వంత్ సిన్హా 24 శాతానికే పరిమితమయ్యారు. ఎమ్మెల్యేలతో పాటు కొందరు ఎంపీలు కూడా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినట్లు తెలుస్తోంది.

(మిగతా 2లో..)

## కేంద్ర విధానాలపై టీఆర్ఎస్ నిరసన..
### ప్రజా సమస్యలపై చర్చ జరపాలని డిమాండ్




న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర డిమాండ్ల సాధనకు టీఆర్ఎస్ పార్లమెంట్ సాక్షిగా పోరాటం సాగిస్తోంది. ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తూ, కేంద్రం అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా పార్లమెంట్ ఉభయ సభల్లో గురువారం ఆందోళన ఉద్ధృతం చేసింది. కేంద్రంపై పోరాటంలో కలిసివచ్చే విపక్షాలను కలుపుకుపోతూ నిరసన వ్యక్తం చేస్తోంది. నిత్యావసరాలపై అధిక మొత్తంలో జీఎస్టీ విధింపు, ధరల పెరుగుదల అంశాలపై చర్చ జరపాలని లోక్‌సభ, రాజ్యసభలో టీఆర్ఎస్ ఎంపీలు పట్టు పట్టారు. దీంతో లోక్‌సభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం రాజ్యసభ ఎంపీలూ గళం విప్పారు. ప్రజా సమస్యలపై చర్చ జరపాలని టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కె.కేశవరావు పట్టుబట్టారు. ఛైర్మన్‌కు ఎంత విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోవడంతో ఎంపీలు జోగినపల్లి సంతోష్ కుమార్, వద్దిరాజు రవిచంద్ర, బడుగుల లింగయ్య, కె.ఆర్ సురేశ్ రెడ్డి, బండి పార్థసారథి రెడ్డి, దామోదర్‌రావు పోడియం వైపు దూసుకెళ్లారు. ఈ క్రమంలో పలు విపక్షపార్టీలు కూడా టీఆర్ఎస్ ఆందోళనకు మద్దతు పలికాయి.

(మిగతా 2లో..)

## రాయితీలకు రైల్వే మంగళం!
### సీనియర్ సిటిజన్లు, జర్నలిస్టులు, విద్యార్థులకు షాక్..



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: సీనియర్ సిటిజన్లతో పాటు జర్నలిస్టులకు, విద్యార్థులకు రైల్వే శాఖ షాక్ ఇచ్చింది. టికెట్ ధరపై సీనియర్ సిటిజన్లకు ఇస్తున్న రాయితీని తొలగించడమే కాకుండా విద్యార్థులు, జర్నలిస్టులకు వివిధ కోటాల్లో ఇస్తున్న సబ్సిడీలకూ మంగళం పాడింది. కరోనా సమయంలో రైల్వే శాఖ రైళ్ళన్నింటినీ రద్దు చేసింది. ఆ తర్వాత సేవలను క్రమక్రమంగా పునరుద్దరించినప్పటికీ వివిధ వర్గాలకు ఇస్తున్న రాయితీలను మాత్రం పునరుద్దరించలేదు. దీనిపై ఆయా వర్గాలు రైల్వే ప్రకటన కోసం ఆశగా ఎదురు చూస్తున్నాయి. అయితే గతంలో అమలులో ఉండి ఇటీవలే కేంద్ర రైల్వేశాఖ తొలగించిన సబ్సిడీలపై కేంద్ర సర్కార్ తాజాగా తన అభిప్రాయాన్ని తెలిపి సబ్సిడీలను తిరిగి పునరుద్ధరించే అవకాశం లేదని తేల్చి చెప్పేసింది. నిజానికి కరోనా సమయంలోనే అన్ని రాయితీలను రైల్వేశాఖ రద్దు చేసింది. సీనియర్ సిటిజన్లకు ఇస్తున్న రాయితీని కట్ చేసింది. విద్యార్థులకు, జర్నలిస్టులకు తదితరులకు ఇచ్చే రాయితీని నిలిపివేసింది. కరోనా కంటే ముందు రైల్వే శాఖ 50 ఏళ్లు దాటిన మహిళలకు 50 శాతం, 60 ఏళ్లు దాటిన పురుషులకు (మిగతా 2లో..)

# కాళేశ్వరం ప్రాజెక్టు ఆ అర్హత లేదు..
### జాతీయ హెూదాపై కేంద్రం జవాబు

న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటున్న వేళ కేంద్ర ప్రభుత్వమిచ్చిన సమాధానం మరో వివాదాన్ని రాజేసింది. కాళేశ్వరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ఎంపిక చేసేందుకు అవసరమైన 'అర్హత' లేదని కేంద్ర ప్రభుత్వం సంచలన ప్రకటన చేసింది. నల్గొండ ఎంపీ (కాంగ్రెస్) ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు రాతపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర జలశక్తి శాఖ మంత్రి బిశ్వేశ్వర్ తుడు ఈ విషయం వెల్లడించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కృష్ణా, గోదావరి నదులపై నిర్మిస్తున్న సాగునీటి ప్రాజెక్టులలో ఆమోదం పొందిన, పొందని వాటి వివరాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఏదైనా ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు వచ్చాయా అంటూ అడిగిన ప్రశ్నలకు కేంద్ర మంత్రి తుడు వరుసగా సమాధానమిచ్చారు. ఈ క్రమంలో జాతీయ ప్రాజెక్టుగా ఎంపిక చేయడానికి విధివిధానాలను ఆయన వివరించారు. మొట్టమొదట ప్రాజెక్టును 'సెంట్రల్ వాటర్ కమిషన్' అనుమతులు పొందాలని, ఆ తర్వాత అడ్వైజరీ కమిటీ దాన్ని అంగీకరించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ రెండూ జరిగిన తర్వాత సదరు రాష్ట్ర ప్రభుత్వం ఇన్వెస్ట్‌మెంట్ క్లియరెన్స్ పొందాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఇవన్నీ పూర్తై, జాతీయ ప్రాజెక్టుగా ఎంపిక చేయడానికి పొందుపర్చిన అన్ని నియమాలకు లోబడి ఉంటే.. ఆ తర్వాత హైపవర్డ్ స్టీరింగ్ కమిటీ పరిశీలిస్తుందని తెలిపారు. ఒకవేళ హైపవర్డ్ స్టీరింగ్ కమిటీ ఆమోదించి, జాతీయ ప్రాజెక్టుగా ఎంపిక చేసేందుకు సిఫార్సు చేస్తే, కేంద్ర ప్రభుత్వం నిధుల లభ్యతను పరిగణలోకి తీసుకుని జాతీయ ప్రాజెక్ట పథకంలో చేర్చేందుకు ఆమోదం తెలపవచ్చని కేంద్ర మంత్రి బిశ్వేశ్వర్ తుడు అన్నారు. కాళేశ్వరం



ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ఎంపిక చేయాలంటూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు 2016లో ఒకసారి, 2018లో మరోసారి ప్రధాన మంత్రిని కోరారని కేంద్ర మంత్రి తన జవాబులో పేర్కొన్నారు. అయితే ఈ ప్రాజెక్టు విషయంలో ఇన్వెస్ట్‌మెంట్ క్లియరెన్స్ లోపించిందని, ఫలితంగా ఈ ప్రాజెక్టు నేషనల్ ప్రాజెక్టు స్కీమ్‌లో చేర్చడానికి అర్హత పొందలేకపోయిందని పేర్కొన్నారు. దీంతోపాటు గోదావరి, కృష్ణ నదుల రివర్ మేనేజ్మెంట్ బోర్డుల ఏర్పాటు, వాటి పరిధిలో ఉన్న ప్రాజెక్టులపై అడిగిన (మిగతా 2లో..)

## ఆకర్షణీయమైన పెట్టుబడులకు కేంద్రంగా జీనోమ్ వ్యాలీ : కేటీఆర్




హైదాబాద్ : ఆకర్షణీయమైన పెట్టుబడులకు జీనోమ్ వ్యాలీ కేంద్రంగా మారిందని రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. మంగళవారం జీనోమ్ వ్యాలీలో కేటీఆర్ జాంప్ ఫార్మాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనడా తర్వాత హైదరాబాద్‌లో జాంప్ హైదరాబాద్‌లోనే పెద్ద బ్రాంచ్‌ను ప్రారంభించిందని పేర్కొన్నారు. అహ్మదాబాద్‌ను పరిశీలించిన అనంతరం.. కంపెనీ హైదరాబాద్‌ను ఎంచుకుందన్న మంత్రి.. ఈ సందర్భంగా హైదరాబాద్‌ను ఎంచుకున్నందుకు కంపెనీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కంపెనీల విస్తరణకు హైదరాబాద్‌లో అపార అవకాశాలున్నాయని తెలిపారు. అన్ని రకాలుగా ఫార్మా సంస్థలకు జీనోమ్ వ్యాలీ అనువుగా ఉంటుందని, యూనిట్ల స్థాపనకు ఫార్మా కంపెనీలు ముందుకు రావాలన్నారు. (మిగతా 2లో..)

## పెద్దాస్పత్రిలో కరెంటు కష్టాలు..
### ఇబ్బందిపడుతున్న బాలింతలు, నవజాత శిశువులు..



భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం (వంద పడకల ఆసుపత్రి)లో గురువారం తెల్లవారుజాము నుండి విద్యుత్ లేక బాలింతలు, నవజాత శిశువులు,డెలివరికి వచ్చిన గర్భిణులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యుత్ లేకపోవడంతో ఆస్పత్రిలో నీటి ఇబ్బందులు తలెత్తాయి. దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని బాలింతలు, డెలివరికి వచ్చిన గర్భిణులు, వారి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత ఆస్పత్రి సూపరిండెంట్ కి విన్నవించిన ఇప్పటికీ ఎలాంటి ఫలితం లేదంటున్నారు. ఉదయం ఇప్పటివరకు విద్యుత్ రాలేదని కనీసం ఇప్పటి వరకు మా బాధలు పట్టించుకున్న నాధుడే కరువయ్యారు అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనరేటర్ ఉన్న కనెక్షన్ లేక అలంకారప్రాయంగా నిలిచిందని దాని నుండి విద్యుత్ సరఫరా చేయడం లేదు. రాత్రి కూడా ఇదే పరిస్థితి కొనసాగితే చీకటిలో ఎలా ఉండాలని, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారు కోరుతున్నారు.

## పీవోపీ విగ్రహాలపై నిషేధం లేదు.. హుసేన్‌సాగర్‌లో నిమజ్జనం చేయొద్దు : హైకోర్టు ఆదేశం



హైదరాబాద్, : రాష్ట్రంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీవోపీ) వినాయక విగ్రహాల తయారీపై నిషేధం లేదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. పీవోపీ విగ్రహాలను హుసేన్‌సాగర్‌లో నిమజ్జనం చేయొద్దని, జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన ప్రత్యేక కుంటల్లోనే నిమజ్జనం చేయాలని పేర్కొంది. పీవోపీ విగ్రహాల నిషేధంపై గతంలో మార్గదర్శకాలను జారీ చేసిన కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి. పీసీబీ మార్గదర్శకాలను సవాల్ చేస్తూ విగ్రహ తయారీదారులు దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం హైకోర్టు విచారించింది. పీవోపీ విగ్రహాలు నిషేధిస్తూ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి జీవో ఇవ్వలేదన హైకోర్టు పేర్కొంది. విగ్రహాల ఎత్తు తగ్గించేలా ఉత్తర్వులు ఇవ్వాలన్న ప్రభుత్వ అభ్యర్థననూ హైకోర్టు తోసిపుచ్చింది. దుర్గా పూజపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ మార్గదర్శకాలను పరిశీలించాలని హైకోర్టు సూచించింది. హైకోర్టు తీర్పు పట్ల విగ్రహతయారీ దారులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు ఆంక్షల పేరుతో వేధింపులకు గురి (మిగతా 2లో..)

ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004
https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి
బహుజన మిత్రులారా!
జై భీమ్
భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,ఫూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.
సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.
ప్రధాన ఆశయాలు
సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..
1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5. డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లిం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్ట్రోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.
ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్కప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...
కమిటీల నిర్మాణం
రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు టిఎంసి దూరం



న్యూఢిల్లీ : ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) కీలక నిర్ణయం తీసుకుంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక ఓటింగ్‌కు తమ సభ్యులు హాజరుకారని ప్రకటించింది. విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా మార్గరెట్ ఆల్వాను కాంగ్రెస్ నిర్ణయించిన సమయంలో ఎన్‌సిపి, టిఎంసిలను పరిగణనలోకి తీసుకోకపోవడమే దీనికి కారణంగా భావిస్తున్నారు. అయితే ఎన్‌డిఎ అభ్యర్థి జగదీప్ ధన్‌ఖడ్‌కు మద్దతు ఇచ్చే ప్రసక్తి లేదని టిఎంసి తెలిపింది. ఉపరాష్ట్రపతి ఎన్నిక ఆగష్టు 6 జరగనుంది.

## ఆకర్షణీయమైన పెట్టుబడులకు కేంద్రంగా జీనోమ్ వ్యాలీ : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

గుజరాత్ పారిశ్రామికవేత్తలు అహ్మదాబాద్ కంటే హైదరాబాద్‌నే ఇష్టపడుతున్నారన్నారు. గ్లోబల్ వ్యాక్సిన్ ఉత్పత్తుల్లో హైదరాబాద్ వాటా 33శాతం ఉందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలకు అద్భుతమైన సహకారం అందిస్తుందన్నారు. 28 రోజుల్లోనే జాంప్ ఫార్మాకు భూమిని కేటాయించామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్దదైన బీ-హబ్ నిర్మాణాన్ని తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిందని తెలిపారు. బీ-హబ్ నిర్మాణంతో పాటు జీనోమ్ వ్యాలీ అభివృద్ధి కొనసాగుతుందని పేర్కొన్నారు. త్వరలో బీ-హబ్‌ను ప్రారంభించి, బయోలాజికల్ పరిశోధనలకు తోడ్పాటునందించబోతున్నామని కేటీఆర్ ప్రకటించారు.

## పీవోపీ విగ్రహాలపై నిషేధం లేదు.. హుసేన్‌సాగర్‌లో నిమజ్జనం చేయొద్దు : హైకోర్టు ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారని ధూళ్‌పేటలోని విగ్రహాల తయారీదారులు వాపోయారు. కరోనా కారణంగా రెండేళ్ళుగా విగ్రహాలు అమ్ముడు పోలేదని, ఈ దఫా కాస్త విగ్రహాలకు డిమాండ్ ఉన్న నేపథ్యంలో పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు నిబంధనల పేరుతో విగ్రహాల తయారీ పనులకు ఆటంకాలను కలిగిస్తున్నారని వివరించారు. కరోనా కంటే ముందు తయారు చేసిన కొన్ని విగ్రహాలను ఈ దఫా తీర్చి దిద్ది విక్రయించుకునేందుకు సిద్ధమవుతుంటే అధికారులు ఆటంకాలను సృష్టించడంతో విధి లేని పరిస్థితులలో కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని వారు పేర్కొన్నారు. కోర్టు తీర్పు తమకు కొంత ఊరటను ఇచ్చిందని వారు ఆనందం వ్యక్తం చేశారు.

# రాయితీలకు రైల్వే మంగళం!

(మొదటి పేజీ తరువాయి)

టికెట్ ధరలో 40 శాతం రాయితీ ఇచ్చేది. ఇక జర్నలిస్టులకు 50 శాతం రాయితీ, జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు ఏడాదిలో రెండుసార్లు రాయితీపై ప్రయాణించే అవకాశం కల్పించేది. జాతీయ స్థాయి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రాయితీలు ఉండేవి. దావ్యాంగులకు కూడా కొన్ని రాయితీలు అందించింది. ఇటువంటి రాయితీలకు రైల్వేశాఖ స్వస్తి చెప్పింది.రద్దు చేసిన రాయితీలను పునరుద్ధరించే ఉద్దేశం లేదని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో స్పష్టం చేసిన విషయం తెలిసిందే. కాగా పార్లమెంట్‌లో ఓ ఎంపీ అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. రైల్వేశాఖకు నష్టాలు రావడానికి కారణాలను కూడా ఆయన చెప్పుకొచ్చారు. రైల్వే టికెట్ ధరలు తక్కువగా ఉండటమే నష్టానికి కారణమని, కొవిడ్ కారణంగా ప్రయాణికుల ద్వారా వచ్చే ఆదాయం భారీగా తగ్గిందని పేర్కొన్నారు. రాయితీవల్ల రైల్వేశాఖపై భారం పడుతోందని పేర్కొన్నారు. రాయితీల వల్ల 2017- 20 మధ్యకాలంలో రూ.4,794 కోట్ల ఆదాయాన్ని భారతీయ రైల్వేలు నష్టపోయాయని, అందుకే సీనియర్ సిటిజన్లు, జర్నలిస్టులు, విద్యార్థులకు రాయితీ పునరుద్ధరణ కుదరదని కేంద్ర రైల్వేశాఖ మంత్రి తేల్చి చెప్పారు. దీంతో ఇక నుంచి రైల్వేలో ప్రయాణాలకు ఎలాంటి రాయితీలు వర్తించబోవన్న విషయాన్ని కేంద్రం తేల్చి చెప్పింది.

# భారత నూతన రాష్ట్రపతిగా... ద్రౌపది ముర్ము

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలోనే ముర్ము భారీ మెజార్టీతో విజయం సాధించారు.మొదటి రౌండ్‌లో ఎంపీల ఓట్లను లెక్కించారు. లోక్‌సభ, రాజ్యసభ కలిపి మొత్తం 763 మంది సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో 15 ఓట్లు చెల్లనివిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. చెల్లుబాటైన 748 ఓట్లలో.. ఎన్డీయే అభ్యర్థికి ద్రౌపది ముర్ముకు 540 ఓట్లు పోలయ్యాయి. యశ్వంత్ సిన్హాకు 208 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం ఒక్కో ఎంపీ ఓటు విలువ 700గా ఉంది. దాంతో ముర్ముకు పడిన ఓట్ల విలువ 3,78,000గా ఉండగా.. యశ్వంత్ సిన్హాకు పడి ఓట్ల విలువ 1,45,600గా ఉంది. రెండో రౌండ్ నుంచి.. ఆంగ్ల అక్షరమాల ప్రకారం.. రాష్ట్రాలవారీగా ఎమ్మెల్యేల ఓట్లను లెక్కించారు. రెండో రౌండ్‌లో ద్రౌపది ముర్ముకు 809 ఓట్లు వచ్చాయి. విపక్షాల అభ్యర్థి యశ్వంత్ సిన్హా 229 ఓట్లకే పరిమితమయ్యారు.మూడో రౌండ్లో ద్రౌపది ముర్ముకు 812, యశ్వంత్ సిన్హాకు 521 ఓట్లు వచ్చాయి. మూడో రౌండ్ ముగిసే సమయానికి పంజాబ్ వరకు కౌంటింగ్ పూర్తయింది. నాలుగో రౌండ్లో రాజస్థాన్, తెలంగాణ, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ఓట్లను లెక్కిస్తున్నారు. ఐతే ఆ రౌండ్ పూర్తి కాకుండానే... ద్రౌపది ముర్ము ఘన విజయం సాధించారు.

# మొదటి రోజు 2 గంటల పాటు ఈడీ విచారణ..

## మందులు వేసుకోవాలని ఇంటికి వెళ్లిపోయిన సోనియా



న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్ కేసులో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీతో ఈడీ విచారణ ముగిసింది. రెండు గంటలకు పైగా ఆమెపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ప్రశ్నలు గుప్పించారు. 20కి పైగా ప్రశ్నలు వేసినట్లు సమాచారం. ఇవాళ మధ్యాహ్నం సెంట్రల్ ఢిల్లీ అబ్దుల్ కలాం రోడ్డులోని ఈడీ ప్రధాన కార్యాలయానికి సోనియా గాంధీ జడ్ ప్లస్ కేటగిరి భద్రతతో వెళ్లారు. 12:30 గంటలకు విచారణ ప్రారంభమైంది. ఆమె వెంట కూతురు ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఉన్నారు. సోనియాకు అనారోగ్య సమస్యలు ఉండడంతో ఆమెకు సహకారిగా ఉండేందుకు ప్రియాంక గాంధీకి ఈడీ అధికారులు అనుమతి ఇచ్చారు. ఐతే సోనియా విచారణ గదిలోకి వెళ్లగా.. ప్రియాంకను వేరొక గదిలో ఉంచారు. రాహుల్ గాంధీ కూడా ఈడీ కార్యాలయానికి వచ్చినప్పటికీ.. కాసేపటికే ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు.75 ఏళ్ల సోనియా గాంధీ ఇటీవల కరోనా నుంచి కోలుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణలో పాల్గొన్న అధికారుల బృందం కరోనా నిబంధనలు పాటించింది. ఇద్దరు డాక్టర్లతో పాటు ఓ అంబులెన్స్‌ను కూడా స్టాండ్ బైగా ఉంచారు.సోనియా గాంధీకి 20కి పైగా ప్రశ్నలు వేసినట్లు ఈడీ వర్గాలు తెలిపాయి. విచారణ మధ్యలో ఆమె రెండుసార్లు ప్రియాంక గాంధీ వద్దకు వెళ్లారని పేర్కొన్నాయి. 2 గంటల 20 నిమిషాల పాటు విచారణ జరిగిందని వెల్లడించారు. ఈ కేసులో ఆమె వాంగ్మూలాన్ని రికార్డు చేసినట్లు చెప్పారు. అనంతరం తాను మందులు తీసుకోవాల్సి ఉందని చెప్పడంతో.. ఆమెను ఇంటికి పంపించారు. సోమవారం తిరిగి విచారిస్తామని ఈడీ అధికారులు చెప్పారు.మరోవైపు సోనియా గాంధీపై ఈడీ విచారణను నిరసిస్తూ.. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. దర్యాప్తు సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తూ.. సోనియాపై కక్ష సాధింపుకు పాల్పడుతోందని నిరసనలకు కాంగ్రెస్ నేతలు నిరసనకు దిగారు.

ఏంటీ నేషనల్ హెరాల్డ్ కేసు..?

కాంగ్రెస్‌లోని కొంతమంది నేతలతో కలిసి జవహర్ లాల్ నెహ్రూ 1938లో నేషనల్ హెరాల్డ్ అనే న్యూస్ పేపర్‌ను ప్రారంభించారు. దీనిని అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ అనే సంస్థ పబ్లిష్ చేసేది. స్వాతంత్ర పోరాటంలో ఎన్నో కథనాలను స్ఫూర్తిదాయక కథనాలను అందించి స్వాతంత్ర్య కాంక్షను రేపింది. కాలక్రమేణా ఈ పేపర్ కాంగ్రెస్ పత్రికగా ప్రజల్లో ఓ ముద్ర పడింది. స్వాతంత్ర్యం అనంతరం అధికార న్యూస్ పేపర్‌గా చలామణి అయింది. తీవ్ర నష్టాల క్రమంలో 2008లో నేషనల్ హెరాల్డ్‌ని మూసివేశారు. పబ్లిక్ సంస్థ అయిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్(ఏజేఎల్)ను యంగ్ ఇండియా లిమిటెడ్ (వైఈఎల్) అనే ప్రైవేట్ సంస్థకు తక్కువ మొత్తానికే కట్టబెట్టారని బీజేపీ ఎంపీ సుబ్రహ్మణ్య స్వామి గతంలో ఫిర్యాదు చేశారు. దాదాపు రూ.2వేల కోట్ల విలువైన ఆస్తులను రాహుల్ గాంధీ డైరెక్టర్‌గా ఉన్న వైఈఎల్ సంస్థ అక్రమంగా పొందిందని పేర్కొన్నారు. ఈ కేసు విషయమై 2014లో ఈడీ విచారణ చేపట్టింది. అందులో భాగంగానే ప్రస్తుతం కాంగ్రెస్ అగ్రనేతలను విచారిస్తోంది.

# నదులకు నడక నేర్పిన కేసీఆర్.. మోటార్లకు ఈత నేర్పలేదా..?



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజల బాధలు పోవాలంటే..బీజేపీ అధికారంలోకి రావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. ఉద్యోగులకు ఠంచన్ గా జీతాలు రావాలన్నా..అభివృద్ధి జరగాలన్నా బీజేపీతోనే సాధ్యమన్నారు. తెలంగాణ కల్వకుంట్ల జాగీరా..పదవులన్నీ కేసీఆర్ కుటుంబానికేనా అని ప్రశ్నించారు. దేశ్ కీ నేత..దిన్ బర్ పీతా..ఫాంహౌజ్ మే సోతా..అమాస పున్నానికి ఆతా అంటూ ఎద్దేవా చేశారు. అగడుగునా అవమానించినా అల్లుడికి సిగ్గులేదని..నోటి నిండా అబద్ధాలే వల్లిస్తున్నాడంటూ హరీష్ రావుపై మండిపడ్డారు. క్లౌడ్ బరస్ట్ తో అంతర్జాతీయ జోకర్ గా కేసీఆర్ మారాడని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ ఆస్తులు కొల్లగొట్టిన వారికి మద్దతుగా ఆందోళనలు చేయడం సిగ్గుచేటన్నారు. సీఎం కేసీఆర్ కు ఈడీ విచారణ తప్పదని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలోని 5 జిల్లాలలో ప్రజా గోస - బీజేపీ భరోసా యాత్ర చేపట్టినట్లు బండి సంజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 10 రోజుల పాటు మురళీధర్ రావు పాల్గొంటారని చెప్పారు. ప్రజలు వాస్తవ పరిస్థితులను చెప్పడానికే ఈ భరోసా యాత్ర చేపట్టామన్నా ఆయన..అక్టోబర్ 2 నుండి ప్రజా సంగ్రామ యాత్ర మొదలవుతుందని తెలిపారు. ఫాంహౌస్ పాలన చేసే సీఎం ఉండడం మన దౌర్భాగ్యామన్నారు. 30వేల కోట్ల ప్రాజెక్ట్ ను లక్షా 30వేల కోట్ల రూపాయలకు పెంచి ప్రజలు సొమ్మును దోచేసిన ఘనుడు కేసీఆర్ అని విమర్శించారు. నదులకు నడక నేర్పిన కేసీఆర్ నీళ్లలో మునిగిన మోటార్లకు ఈత నేర్పలేదా అని ప్రశ్నించారు. రైతుబంధు మాత్రమే ఇచ్చి దళితబంధు సహా అన్నింటిని ఆపేశారని బండి సంజయ్ ఆరోపించారు. పంటలకు మద్దతు ధర పెంచిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదే అని..మోడీ రాక ముందు1310 రూపాయలు ఉన్న మద్దతు ధర ఇప్పుడు 1960 ఉందని చెప్పారు. తడిసిన ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామిక తెలంగాణ తేవడమే బీజేపీ లక్ష్యమన్నారు. శ్రీలంక పరిస్థితులే రాష్ట్రంలో ఉన్నాయని..ఉద్యోగాలకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. విద్యుత్, బస్, పెట్రోల్ చార్జీలు పెంచి రాష్ట్ర ప్రజలను దోచుకుంటున్న కేసీఆర్..కేంద్రంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.

**కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి**

కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని బీజేపీ మధ్యప్రదేశ్ ఇంచార్జ్ మురళీధర్ రావు పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, ప్రజలకు అండగా ఉండేందుకే ప్రజా గోస - బీజేపీ భరోసా అనే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. రాష్ట్రంలో మార్పు కొరకే తమ పోరాటం అని స్పష్టం చేశారు. వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టులు కట్టి ప్రజాసొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. రజాకార్ల సహకరించిన ఓవైసీ కుటుంబానికి కేసీఆర్ సహకరిస్తూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించకపోవడం సిగ్గుచేటన్నారు.

# సంతపైకన్ను వేసిన నేతలు

ఖమ్మం, జూలై 21,:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలో అధికార పార్టీ ద్వితీయ స్థాయి నాయకులదే హవా నడుస్తోంది. భూదందాలు, సెటిల్మెంట్లు, ప్రైవేట్ పంచాయతీలతో మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నారు. కొంతమంది ప్రజాప్రతినిధులు అక్రమ వ్యాపారాలకు, అడ్డగోలు దందాలకు కొమ్ము కాస్తుంటే మరికొంతమంది భూ దందాలు, ఆక్రమణలు చేస్తూ ఖద్దరు చొక్కా మాటున రూ. కోట్లు గడిస్తున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తారని నాయకులుగా ఎన్నుకుంటే ప్రజల ధనాన్ని దర్జాగా దోచుకుంటున్నారు. ఇల్లు కట్టాలన్నా ఇంటి పట్టా పొందాలన్నా ఈ ద్వితీయ స్థాయి ప్రజాప్రతినిధులకు ఎంతోకొంత ముట్టజెప్పితే గానీ పనులు కానీ పరిస్థితి నెలకొంది. రూ. లక్షలు ఖర్చుపెట్టి ప్రజాప్రతినిధులుగా గెలిచామని డబ్బు సంపాదించడానికి అవకాశం ఉన్న ప్రతి ఒక్కదారిని వారికి అనుకువగా మలుచుకుంటున్నారు. ప్రస్తుతం వారాంతపు సంతపై వారి కన్ను పడింది.కొత్తగూడెం మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరు అయిన వారాంతపు సంత అతి తక్కువ ధరకు కొట్టేయడానికి కొంతమంది ప్రజాప్రతినిధులు పావులు కదుపుతున్నారు. కరోనా కారణంగా గత రెండు సంవత్సరాలుగా వారాంతపు సంత వేలంపాట జరగలేదు. దీంతో కొత్తగూడెం మున్సిపాలిటీకి ఆదాయం దాదాపు తగ్గిపోయింది. ఎలాగో సంత వేలంపాట లేదు కదా అనుకున్న మరో కొంతమంది ప్రజాప్రతినిధులు సంతలో చిరు వ్యాపారాలు చేసుకునేవారికి రూ. 1000, రూ. 1500 చొప్పున డబ్బు తీసుకుని వారికి స్థలాలు కేటాయించారు. కానీ తాజాగా సంత వేలంపాట పెడతామన్న నిర్ణయంతో ఎలాగైనా సంతను దక్కించుకోవాలన్న ఆలోచనతో సిండికేట్ రూపకల్పన చేశారని పట్టణంలో జోరుగా ప్రచారం సాగుతోంది.వారాంతపు సంతలో వచ్చే ఆదాయాన్ని ముందుగానే ఊహించిన కొందరు సంతను దక్కించుకోవడానికి సామ, వేద, దండోపాయాలు ఉపయోగిస్తున్నారు. ప్రతిసారి సంత వేలంపాట ప్రక్రియలో భాగంగా సీక్రెట్ టెండర్ కి ఆహ్వానిస్తారు. అనంతరం బహిరంగ వేలం నిర్వహిస్తారు. బహిరంగ వేలం పూర్తయిన తర్వాత సీక్రెట్ టెండర్ ఒక్కొక్కటిగా ఓపెన్ చేసి చూస్తారు. బహిరంగ వేలం పాట కన్నా సీక్రెట్ టెండర్ లో తక్కువ కోడ్ చేసినట్లయితే బహిరంగ వేలం పాట ఎవరైతే అధిక ధరకు పాడుకుంటారో వారికే సంత ఖరారు చేస్తారు.ఒకవేళ బహిరంగ వేలం పాట కన్నా సీక్రెట్ టెండర్ లో అధిక ధరకు కోడ్ చేసినట్లయితే బహిరంగ వేలం పాటని రద్దు చేసి సీక్రెట్ టెండర్ లో అధిక ధరకు కోడ్ చేసిన వ్యక్తికి టెండరు ఖరారు చేస్తారు. కానీ ఈసారి ప్రక్రియ అలా జరగడం లేదు. సీక్రెట్ టెండర్లు ఆహ్వానించకుండా బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నారు. సంతను దక్కించుకోవడానికి కొంతమంది సిండికేట్ గా ఏర్పడి రాజకీయ పలుకుబడిని ఉపయోగించి సీక్రెట్ టెండర్ లేకుండా బహిరంగ వేలంలో సంత చేజిక్కించుకుందామనే ప్రయత్నం చేస్తున్నట్లు కొత్తగూడెం పట్టణంలో జోరుగా ప్రచారం సాగుతోంది. బహిరంగ వేలంలో పాల్గొనే అభ్యర్థులు మొత్తం వారి మనుషులే కావడంతో సంత పాట అధిక ధరకు పోకుండా చేసి తక్కువ ధరకు కొట్టేద్దామని ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా చేయడం ద్వారా కొత్తగూడెం మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.ఈ సంత వ్యవహారమంతా అధికార పార్టీ రాష్ట్ర నాయకుడిని అని చెప్పుకు తిరిగే అజ్ఞాతంలో ఉన్న ఒక వ్యక్తి ఈ సిండికేట్ కి రూపకర్త అయినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. అజ్ఞాతంలో ఉన్న ఆ రాష్ట్ర నాయకుడు అధికారులను మభ్యపెట్టి సంత వేలం తన మనుషులకు దక్కేటట్లు స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది.

# కేంద్ర విధానాలపై టీఆర్ఎస్ నిరసన..

(మొదటి పేజీ తరువాయి)

చర్చకు అనుమతించకుడా, విపక్ష సభ్యుల డిమాండ్లను పట్టించుకోకుండా ఛైర్మన్ సభను వాయిదా వేశారు. తిరిగి రాజ్యసభ ప్రారంభమైన తర్వాత కూడా టీఆర్ఎస్ ఎంపీలు చర్చకు డిమాండ్ చేయడంతో మళ్లీ వాయిదా వేశారు. దీంతో టీఆర్ఎస్ ఎంపీలు విపక్ష పార్టీల ఎంపీలతో కలిసి రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు ఆ అర్హత లేదు..

(మొదటి పేజీ తరువాయి)

మరికొన్ని ప్రశ్నలకు కూడా కేంద్ర మంత్రి సమాధానమిచ్చారు. జాతీయ ప్రాజెక్టుగా పథకంలో చేర్చేందుకు 'అర్హత' లేదంటూ కేంద్ర జలశక్తి శాఖ ఇచ్చిన సమాధానం రాష్ట్రంలో రాజకీయంగా ప్రకంపనాలు సృష్టించే అవకాశం ఉంది. నేరుగా జాతీయ ప్రాజెక్టు హెూదా ఇవ్వబోమని నేరుగా చెప్పకుండా ఆ ప్రాజెక్టు అర్హత పొందలేకపోయిందని పరోక్షమార్గంలో సమాధానం చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం ఇన్వెస్ట్‌మెంట్ క్లియరెన్స్ పొందగల్గితే, ఇకమీదటైనా దాన్ని జాతీయ ప్రాజెక్టుల పథకంలో చేర్చే అవకాశం ఉంటుందా లేదా అన్న విషయంపై స్పష్టతనివ్వలేదు.

## ప్రారంభించిన 5 రోజులకే ఎక్స్‌ప్రెస్ వే ధ్వంసం



లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని బుందేల్ ఖండ్ ఎక్స్‌ప్రెస్ వేను ఈ నెల16 ప్రధానమంత్రి మోడీ, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి అదిత్యనాథ్ ప్రారంభించారు. రూ. 14,850 కోట్లతో ఈ ఎక్స్‌ప్రెస్ వేను గడువు కంటే 8 నెలల ముందే పూర్తి చేసినట్లు ఘనంగా ప్రకటించారు. అయితే ప్రారంభించిన ఐదు రోజులకే కొద్దిపాటి వర్షానికే అనేక చోట్ల రోడ్డు ధ్వంసం అయింది. రోడ్డు ధ్వంసమైన ఫోటోలను సోషల్ మీడియాలో స్థానికులు షేర్ చేస్తున్నారు.

## పసిడి బాటలో వైట్ మెటల్

ముంబై, జూలై 21, :బంగారం కొనుగోలు చేయాలని భావిస్తున్నారా? అయితే మీరు ప్రస్తుతం మార్కెట్‌లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోవాలి. మన దేశంలో పసిడి రేట్లను గ్లోబల్ మార్కెట్లో గోల్డ్ రేట్లు ప్రభావితం చేస్తాయి. అందువల్ల అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో కూడా గమనిస్తూ ఉండాలి. ఇప్పుడు గ్లోబల్ మార్కెట్లో బంగారం ధరలు తగ్గుతూనే వస్తున్నాయి. అయితే దేశీ మార్కెట్‌లో మాత్రం పసిడి రేటు పెరుగుతూ వస్తోంది. గోల్డ్ రేటు గత రెండు రోజులుగా ఇదే దారిలో పయనిస్తోంది.గ్లోబల్ మార్కెట్‌లో పసిడి రేటు పడిపోయింది. 0.46 శాతం క్షీణించింది. దీంతో బంగారం ధర ఔన్స్‌కు 1692 డాలర్లకు దిగి వచ్చింది. బంగారం రేటుకు 1700 డాలర్ల వద్ద మద్దతు లభిస్తోంది. అయితే పసిడి రేటు ఈ స్థాయిని నిలబెట్టుకోలేకపోయింది. దీంతో బంగారం ధరలు మరింత తగ్గొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. అలాగే వెండి రేటు విషయానికి వస్తే.. సిల్వర్ రేటు ఔన్సుకు 0.44 శాతం పడిపోయింది. 18.58 డాలర్ల వద్ద కదలాడుతోంది.దేశీ మార్కెట్‌లో బంగారం ధరలు పెరిగాయి. హైదరాబాద్‌లో పసిడి రేటు జూలై 21న రూ. 110 పెరిగింది. దీంతో బంగారం ధర రూ. 50,620కు చేరింది. పది గ్రాముల 24 క్యారెట్ల బంగారానికి ఈ రేటు వర్తిస్తుంది. అలాగే 22 క్యారెట్ల ఆర్నమెంటల్ గోల్డ్ రేటు అయితే రూ. 100 పెరిగింది. దీంతో తులం రేటు రూ. 46,400కు చేరింది. బంగారం ధరలు పెరగడం ఇది వరుసగా రెండో రోజు. నిన్న కూడా పసిడి రేటు పైపైకి చేరింది. రూ. 120 పెరిగింది. ఇక వెండి రేటు చూస్తే.. రూ. 300 పెరిగింది. దీంతో కేజీ వెండి రేటు రూ. 61 వేలకు ఎగసింది.బంగారం ధరలు పడిపోవడానికి రెండు అంశాలు ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు.

# నేడు జరిగే సిపిఐ మండల మహాసభలను జయప్రదం చేయండి

## సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు



బోనకల్, జులై 21 ప్రజాపాలన ప్రతినిధి : నేడు జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ మండల 15వ మహాసభ చింతపట్ల గోపయ్య నగర్ (రావల్లి గ్రామం) లో జరుగుతున్నాయి. ఈ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పిలుపునిచ్చారు. మండలంలోని సీపీఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గల మెత్తిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన గ్రామం రాపల్లి గ్రామం ఒకటన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి మొదటి నుండి బాసటగా నిలిచిన ప్రాంతమని, కమ్యూనిస్టు యోధులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు లాంటి మహనీయులు నడయాడిన ప్రాంతమని కొనియాడారు. ఎన్నో ఉద్యమాలకు కేంద్రమైన ఈ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భూ పోరాటాలు సర్వే నెంబర్ 144, 440లలో ఎందరో పేద ప్రజలకు భూమిని పంచి పెట్టడం జరిగిందన్నారు. ప్రస్తుత పాలకులు ప్రజా సంక్షేమం కోసం కాకుండా కార్పొరేటర్ సంస్థల కోసం పనిచేస్తున్నారన్నది అక్షర సత్యమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన విమానయానం, రైల్వేలు, నౌకాశ్రయాలు చివరకు రోడ్ల తో సహా కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తున్నారని విమర్శించారు. పేదల సంక్షేమం కోసం పాటుపడతానని అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ పేదల గురించి ఒక నిమిషం కూడా ఆలోచించకుండా అనునిత్యం కార్పొరేట్ సంస్థల మెప్పు కోసం పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని సంక్షోభాన్ని ప్రజలకు తెలియకుండా ఉండడానికి మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతున్నారని, రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ 2018 లో ఇచ్చిన ఎన్నికల హామీలను ఇంతవరకు నెరవేర్చలేదని పేర్కొన్నారు. దేశంలో, రాష్ట్రంలో పేదరికం, నిరుద్యోగం నానాటికీ పెరిగిపోతున్నాయని, ఈ తరుణంలోనే దేశానికి కమ్యూనిస్టుల అవసరం ఉన్నదని, భారత కమ్యూనిస్టు పార్టీ 15వ మండల మహాసభను జూలై 22న శుక్రవారం రోజున చింతపట్ల గోపయ్య ప్రాంగణం (రాపల్లి) గ్రామంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ మండల మహాసభలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు శాఖ కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం అనాలోచిత నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలి




మంచిర్యాల బ్యూరో, జులై21, ప్రజాపాలన:కేంద్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలని ,నిత్యావసర వస్తువులపై విధించిన జీఎస్టి పేద, మధ్యతరగతి ప్రజలకు పెను బారంగా మారుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ బోర్లకుంట వెంకటేష్ నేత అన్నారు. నిత్యావసర వస్తువులపై కేంద్రం విధించిన జీఎస్టి ని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఇందులో భాగంగా పార్లమెంట్ లో తెలంగాణ ఎంపిలు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం సైతం పార్లమెంట్ లో ప్లకార్డులు పట్టుకుని జీఎస్టీ కి వ్యతిరేకంగా ఎంపీలు నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ బోర్లకుంట వెంకటేష్ నేత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువులపై విధించిన జీఎస్టి తో పేద, మధ్యతరగతి ప్రజల జీవనం పై తీవ్ర ప్రభావం చూపు తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం మొండిగా వ్యవహారించి నిత్య వసర వస్తూలపై జీఎస్టీ కొనసాగిస్తే రాబోయే రోజుల్లో బారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు



కోరుట్ల, జూలై 21 ( ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల పట్టణంలో గంగపుత్ర సంఘం, 22 వ వార్డ్ కౌన్సిలర్ మడవవేని నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఉరపోచమ్మ, ఐదు జతల పోచమ్మ, మహాలక్ష్మి అమ్మవార్లకు బోనాలు సమర్పిచారు. రామ్ నగర్ లోని గంగపుత్ర సంఘం మహిళలలు భక్తిశ్రద్ధలతో డప్పు సప్పుళ్ల అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళమోర్చా ఉపాద్యక్షురాలు మడవేణి స్వప్న, ఆసమ్మ, కవిత, రాజేశ్వరి, లాస్య ప్రసాధ్, మడవేణి నరేష్, అశోక్, సురేష్, రాజేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, దిరాజ్, రాజాం, ప్రవీన్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పూసపాటి ఉమామహేశ్వరావు గ్యాంగ్ మా స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు: సిఐని కలిసి ఫిర్యాదు చేసిన బాధితులు



మధిర జులై 21 ప్రజా పాలన ప్రతినిధి మధిర పట్టణంలో నడిబొడ్డున ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ను ఆక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న పూసపాటి ఉమామహేశ్వరరావు గ్యాంగ్ అక్రమ లీలలు రోజురోజుకీ బయట పడుతున్నాయి. ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న కేసులో అరెస్ట్ అయిన పూసపాటి ఉమామహేశ్వరరావు బెయిల్ పై బయటకు వచ్చారు. ఈ సందర్భంగా పోలీసులు పూసపాటి ఉమామహేశ్వర రావు బాధితులు ఎవరైనా ఉంటే తనను సంప్రదించవచ్చని ప్రకటన ఇవ్వటంతో బాధితులు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం పూసపాటి ఉమామహేశ్వరరావు గ్యాంగ్ తమ స్థలాన్ని ఆక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని మధిర బంజారా కాలనీకి చెందిన బాధితులు మలిశెట్టి కోటేశ్వరమ్మ, పద్మ, తూము సుబ్బమ్మ మధిర సీఐ మురళిని కలిసి ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన కథనం తాము ఐదుగురం అక్క చెల్లెళ్ళమని, మా అందరికీ వివాహాలై వెళ్ళిపోయామని వారు తెలిపారు.వాళ్ళు అమ్మ ఈరిశెట్టి లక్ష్మీబాయి పేరుతో మధిర బంజారా కాలనీలో ఐదు సెంట్లు ఇళ్ల స్థలం ఉందన్నారు. దానిని సజ్జ సహదేవరావు అనే వ్యక్తి ద్వారా తప్పుడు దృపత్రాలను సృష్టించి పూసపాటి ఉమామహేశ్వరరావు గ్యాంగ్ అక్రమ పద్ధతుల్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వారు ఆరోపించారు. దీనిపై గతంలో పోలీసులకు ఫిర్యాదు చేసినా తాము సామాన్యులు కావడంతో ఆనాటి పోలీసులు పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఘటనపై విచారణ చేసి న్యాయం చేయాలని సిఐని వారు వేడుకున్నారు. ఇదిలా ఉండగా విజయవాడ రోడ్ లో డొంకన ఆక్రమించుకొని బిల్డింగ్ను నిర్మించుకున్నారని ఇప్పటికే రెవెన్యూ శాఖ అధికారులు ధ్రువీకరించి జిల్లా అధికారులకు నివేదిక పంపినట్లు సమాచారం. అదేవిధంగా సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద అమరయ్య అనే వ్యక్తికి చెందిన భూమిని సైతం అక్రమంగా ఆక్రమించుకున్నారని దీనిపైకూడా బాధితులు ఫిర్యాదు చేసినందుకు సిద్ధమైనట్లు తెలిసింది. విచారణ చేస్తున్నాం. సీఐ మురళిమధిర బంజారా కాలనీకి చెందిన ముగ్గురు మహిళలు తమ స్థలాన్ని పూసపాటి ఉమామహేశ్వర రావుతో పాటు మరో ఇద్దరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు ఫిర్యాదు ఇచ్చారని దీనిపై విచారణ చేస్తున్నట్లు సిఐ మురళి చెప్పారు.

## కుల సంఘాల అధివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



కోరుట్ల, జూలై 21 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామంలోని గౌడ సంఘ అభివృద్ధి పనులకు 2 లక్షల రూపాయలు, మరియు మున్నూరు కాపు సంఘ అభివృద్ధికి 3 లక్షల రూపాయలు, వంజెరా సంఘం అభివృద్ధికి 2 లక్షల 50 వేల రూపాయలను సిడిపి నిధుల నుండి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కుల సంఘాల నాయకులకు అందిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికై పాటుపడుతూ సంక్షేమ సహకారాలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు చీటి వెంకటరావు ,ఎంపీపీ తోట నారాయణ, టిఆర్ఎస్ పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ మరియు గ్రామ సర్పంచు తుకారం గౌడ్ ,ఎంపీటీసీ గుగ్గిళ్ళ ప్రియాంక సురేష్,గ్రామ శాఖ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న ఇండ్ల కు తక్షణ సహాయ నగదు: ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్





జగిత్యాల, జూలై, 21 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండలంలో 12 గ్రామాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న ఇండ్ల కు తక్షణ సహాయ నగదు మొత్తం లబ్ది దారులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందజేసినారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 15 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాక్షికంగా దెబ్బతిన్న 53 ఇండ్లకు 3200 చొప్పున ఇంటి యజమానులు కు అందజేయటం జరిగింది అని అన్నారు. భారీ వర్షంలో దెబ్బతిన్న ఇండ్ల వారిని గుర్తించవలసిన భాధ్యత నాయకులు, అధికారుకులది అని అన్నారు. భారీ వర్షాలకు అనునిత్యం అందుబాటులో ఉన్న నాయకులు, అధికారులకు ధన్యవాదాలు అని అన్నారు. సంక్షేమం లో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందని కల్యాణ లక్ష్మీ, కేసీఆర్ కిట్, పెన్షన్ లు, ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని ప్రజలు గుర్తించాలని, అభివృద్ధి కోసం పాటు పడే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి, మండల రైతు బందు సమితి కన్వీనర్ కొల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సురేందర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శేకర్ గౌడ్, పిఏసిఎస్ ఛైర్మెన్ లు మల్లారెడ్డి, నరసింహ రెడ్డి, యూత్ అధ్యక్షులు మధన్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్ లు, వివిధ హొదాల్లో ప్రజా ప్రతినిదులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ ఇవ్వలేని ప్రభుత్వాలు దిగిపోవాలి: తెలంగాణ మహిళా సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి మందడపు రాణి



మధిర,జులై21 ప్రజా పాలన ప్రతినిధి:రాష్ట్రంలో,దేశంలో రోజురోజుకు మహిళపై అత్యాచారాలు, ఎక్కువ జరుగుతున్నాయని, మహిళలకు రక్షణ ఇవ్వలేని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దిగిపోవాలని తెలంగాణ మహిళా సమైక్య (ఎన్ఎస్ఐ డబ్ల్యూ)ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మందడపు రాణి అన్నారు.ఖమ్మం జిల్లా కేంద్రంలోని రోటరీ నగర్ సిటీ సెంటర్ హాల్ నందు తెలంగాణ మహిళా సమైక్య 21వ జిల్లా మహాసభ నిర్వహించారు. మహాసభ అనంతరం కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్ర మహిళా సమైక్య (ఎన్ఎస్ఐడబ్ల్యు)ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా మధిర మండలం మల్లవరం గ్రామానికి చెందిన అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు సతీమణి మందడపు రాణిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ.దేశంలో రాష్ట్రంలో రోజురోజుకు మహిళలపై దాడులు తీవ్రతరం అయ్యాయని వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు.మహిళలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ప్రభుత్వాలకి ఎంతైనా ఉందని ఆమె తెలిపారు.దేశంలోని మహిళలను ప్రభుత్వ సంక్షేమ పథకాల ధ్వారా లక్షాధికారులుగా చేసి దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని ఊక దంపుడు ప్రసంగాలు చేయడం తప్ప, ఆచరణ లేదు అని రాణి విమర్శించారు.మహిళలకు,బాలికలకు రక్షణ కల్పించి న్యాయంచేయడంలో వివక్ష చూపించడం సరైందికాదని ఆమె అన్నారు.ఈ పాలక ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రతి నియోజకవర్గంలో ఒక మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి జిల్లాలో ఒక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ను ఏర్పాటు చేసి మహిళా జడ్జిలను నియమించాలని రాణి డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ మహిళలకు ఇచ్చిన రాజ్యాంగ హక్కులను కాలరాసి, మహిళలను వంటింటికే పరిమితం చేసే కుటిల రాజకీయాలకు స్వస్తి పాలకాలన్నారు.మందడపు రాణి ఎన్నిక పట్ల పలువురు రాజకీయ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ శ్రేణులు సంబరాలు



రాయికల్, జూలై 21 (ప్రజపాలన ప్రతినిధి): భారతదేశ గిరిజన మహిళ మొట్టమొదటిసారిగా రాష్ట్రపతిగా ద్రౌపదిముర్ము ఎన్నికైన సందర్భంగా రాయికల్ పట్టణ భారతీయజనతా పార్టీ కార్యకర్తలు స్థానిక గాంధీవిగ్రహం చౌరస్తాలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి,మల్లారెడ్డి,కుంభోజి రవి,సామల్లసంతోష్ సింగనిసతీష్,కూనరపు భూమేష్,శ్రీనివాస్ సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర భారతిలో ఖమ్మం కళాపరిషత్ వారి చాణక్య చంద్రగుప్త నాటకం



మధిర జూలై 22 ప్రజాపాలన ప్రతినిధి : హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఖమ్మం కళాపరిషత్ వారి చాణక్య చంద్రగుప్త నాటకం ప్రదర్శించారు. చాణక్యుడు గా హరినాద్,చంద్రగుప్తుడు గా రోశయ్య చౌదరి, ఇంకా సంగయ్య, చెన్నారావు, ఇంద్ర కుమార్, మహంతు బాబు, నారాయణ రెడ్డి, శ్రీనివాస శర్మ, క్రిష్ణ, చావలి రామరాజు, రచన తాటికొఅండాల, సంగీతం వెంకటేశ్వర రావు, ప్రభుదాస్, సురభి మంజుల, గజలక్షి ,పర్యవేక్షణ పుతుంబాక శ్రీ కృష్ణ ప్రసాద్, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో కళాకారులు ఉన్న రోజుల్లో కల కళా పోషణ ఉంటుందని ప్రజల్లో కళాకారులకు మంచి ఆదర అభిమానం ఉంటుందని ఖమ్మం కళాకారులకు వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది ప్రజలకు దగ్గరవుతూ కళాకారులు మంచి పేరు తెచ్చుకుంటున్నారు అభిమానులు కోరుకుంటున్నారు



# ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 22, జులై 2022


## కాళేశ్వరం.. ప్రళయం చెప్పిన పాఠం

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (క్లిప్) మళ్లీ పెద్ద ఎత్తున వార్తల్లోకి వచ్చింది. యథావిధిగా ఇవేమీ శుభవార్తలు కావు. ఈ వ్యాసం రాస్తున్న సమయానికి రెండు ప్రధాన పంపింగ్ స్టేషన్లు వరద నీటిలో మునిగిపోయాయి. అనేక గ్రామాలు జల దిగ్బంధంలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులో పనిచేస్తున్న వందలాది సిబ్బంది వరద నీటిలో చిక్కుకుపోయారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వెల్లువెత్తుతున్నందున పరిస్థితి మరింతగా దిగజారిపోయే అవకాశముంది. ప్రాజెక్ట్ నిర్మాణాలు వాటి ఉపకరణాలకు, పంటలకు, ప్రైవేట్ ఆస్తులకు జరిగిన నష్టం ఇప్పటికే వేల కోట్ల రూపాయలలో ఉంది. 1986లో గోదావరికి ఇంతకంటే పెద్ద వరద వచ్చింది. ఆ వరద పోటు ఇంచుమించు 15 లక్షల క్యూసెక్కుల స్థాయిలో ఉంది. ప్రస్తుత వరద కూడా అదే రీతిలో ఉంటే నష్టం ఇంకెంత ఎక్కువగా ఉండేదో ఊహించుకోండి. ఇప్పుడు సరైన చర్యలు చేపట్టకపోతే అటువంటి విపత్కర పరిస్థితులు మళ్లీ సంభవించవని చెప్పేందుకు ఎంతమాత్రం ఆస్కారం లేదు. మెరుగైన డిజైన్, పటిష్ఠ అమలుతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాలు, వాటి సదుపాయాలకు జరిగిన నష్టాన్ని నివారించడం సాధ్యమయివుండేది. ఒక ప్రధాన నదిపై కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టును నిర్మిస్తున్నప్పుడు ప్రస్తుత వరదలాంటి విపత్తులను ముందుగా ఊహించకపోవడమనేది ఆ యావత్ ప్రాజెక్టు రూపకల్పన, అమలు తీరుతెన్నులు ఎలా ఉన్నాయనే విషయాన్ని తేటతెల్లం చేసింది. భవిష్యత్తులో సంభవించే విపత్తులను ముందుగా నమూనాల రూపంలో ఊహించేందుకు అనువైన నవీన సాంకేతికతలు అందుబాటులో ఉన్నాయి. మరి కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఇటువంటి అధ్యయనాలు జరగలేదన్నది స్పష్టం. ప్రస్తుతం సంభవించిన సంఘటనలను చూస్తుంటే ఆ అభిప్రాయమే కలుగుతోంది.ప్రస్తుత విపత్కర పరిస్థితి, దాని నధిగమించేందుకు చేపట్టవలసిన చర్యల విషయమై పర్యాలోచన చేసే ముందు తెలంగాణ సమాజానికి రాజకీయ సంస్థలు, ఇంజినీరింగ్ నిపుణులు, మీడియా, విధాన నిర్ణేతలు, మరీ ముఖ్యంగా ప్రజలకు కొన్ని విషయాలను స్పష్టంగా తెలుపవలసిన అవసరముంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశమున్న ఒక బృహత్ నీటి పారుదల పథకం. ఈ వాస్తవాన్ని ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం కాకముందే మేము పలు భయ సందేహాలను వ్యక్తం చేశాం. మా భయాందోళనలను ఎవరూ పట్టించుకోలేదు. సరే, ఇప్పుడు అదంతా గతం. వాటిని పునః ప్రస్తావించడం వల్ల ప్రయోజనంలేదు. మూడు బృహత్ బ్యారేజీలు, 80కి పైగా హై కెపాసిటీ పంప్‌లు, సొరంగాలు, గ్రావిటీ కెనాల్స్, రెండు మానవ నిర్మిత బృహత్ జలాశయాలతో కూడిన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఇప్పటికే రూ. 1,20,000 కోట్లు ఖర్చు పెట్టారు. ప్రపంచంలో ఇంతవరకు ఏ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పైనా ఇంత భారీ మొత్తంలో ఖర్చు పెట్టడం జరగలేదు. ప్రాజెక్ట్ నిర్మాణం ఎలా జరిగి ఉండాలి అనే విషయమై ఇప్పుడు చర్చ నిష్ప్రయోజనం. ఆ ప్రాజెక్ట్ నిర్మాణాలను, సదుపాయాలను ప్రజా శ్రేయస్సుకు ఏ విధంగా ఉపయోగించుకోవాలి అనే విషయమై మనం దృష్టి పెట్టాలి. కాళేశ్వరం ఒక సంక్లిష్ట ప్రాజెక్టు. సాంకేతిక విషయాల పరిజ్ఞానం, విధానపరమైన అవగాహన లేకుండా ఇటువంటి ప్రాజెక్టులను అర్థం చేసుకోవడం చాలా కష్టం. ఇవీ ఈ ప్రాజెక్టు లక్ష్యాలు: 180 టిఎంసీల నీటిని తొలుత శ్రీపాదరావు ఎల్లంపల్లి ప్రాజెక్టుకు, అక్కడ నుంచి మిడ్ మానేర్ ప్రాజెక్ట్‌కు ఎత్తి పోతల పథకాల ద్వారా తరలించి, సాగునీటి సదుపాయాలను విస్తృతంగా అభివృద్ధిపరచడంబీ (2) ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నల్లగొండ, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 18.25 లక్షల ఎకరాల అదనపు ఆయకట్టును సృష్టించడం. దీనితో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల తాగునీటి, పారిశ్రామిక అవసరాలను తీర్చడం, (3) శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ మొదటి దశ, రెండో దశ, ఫ్లడ్ ఫ్లో కెనాల్, సింగూర్ ప్రాజెక్ట్, నిజామ్‌సాగర్ కింద గోదావరి జలాలను ప్రణాళిక బద్ధంగా ఉపయోగించుకోవడంలో ఏర్పడ్డ తగ్గుదల లేదా లోటును స్థిరీకరించడంబీ (4) అంతకంతకూ తరుగుతున్న భూగర్భ జలాలను యథాపూర్వ స్థితికి పునరుద్ధరించడం. ఈ లక్ష్యాలలో ఏ ఒక్కదానినీ కాళేశ్వరం ప్రాజెక్టు నెరవేర్చలేదు. పైగా అనేక సమస్యలు, సవాళ్లకు కారణమవుతోంది.ప్రస్తుత దశలో తెలంగాణ ప్రభుత్వం చేయగలిగేది ఏమైనా ఉందా? అనేది ఒక సహేతుకమైన ప్రశ్న. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్దిష్ట చర్యలు చేపట్టవలసి ఉంది. తెలంగాణ సర్కార్ ఆ చర్యలను చేపట్టి తీరాలి. జరిగిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకునేందుకు ఇప్పటికీ సమయం మించిపోలేదు. ఏ బాధ్యతాయుత ప్రభుత్వమైనా ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అటువంటి విపత్తుల నుంచి తప్పక పాఠాలు నేర్చుకుంటుంది. సంబంధిత ప్రాజెక్టుల పనితీరును మెరుగుపరిచేందుకు, భవి ష్యత్తులో నష్టాలను తగ్గించేందుకు దోహదం చేసే ఒక ప్రక్రియను సువ్యవస్థితం చేస్తుంది. భవిష్యత్తును భద్రం చేసే చర్యలకు తోడ్పడే ప్రక్రియను సూచించదలిచాము. దానిని అమలు పరిస్తే భావి విపత్తులను నివారించడం సాధ్యమవుతుంది. అమలుపరచని పక్షంలో కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా తెలంగాణ రాష్ట్రానికి తప్పకుండా అపరిమిత నష్టం జరిగే అవకాశముంది. రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలపై ఆర్థిక భారం మరింతగా పెరిగిపోగలదని మరి చెప్పనవసరం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టును సమగ్రంగా సమీక్షించి, దాని పనితీరును మెరుగుపరిచేందుకు, ప్రస్తుత వరద లాంటి విపత్తులు భవిష్యత్తులో సంభవించకుండా నివారించే విషయమై తగు సూచనలు చేసేందుకు నిపుణులతో ఒక స్వతంత్ర సంఘాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. అదొక్కటే మార్గం. ఆ స్వతంత్ర నిపుణుల సంఘం పరిశీలనాంశాలు ఈ క్రింది విధంగా ఉండాలి.ఇంజనీరింగ్ అంశాలు: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా బ్యారేజీలు నిర్మించారుబీ భారీ పంప్‌లను నెలకొల్పారుబీ సొరంగాలను తవ్వారు, జలాశయాలు నిర్మించారు. వీటన్నిటిని సిస్టమ్స్ ఎప్రోచ్ (వ్యవస్థాపద్ధతి) నుంచి సమగ్రంగా సమీక్షించాలని నిపుణుల సంఘాన్ని కోరాలి. ప్రాజెక్టు నిర్మాణాల రూపకల్పన సక్రమంగా ఉందా? లక్షిత పరిమాణంలో నీటిని సరఫరా చేసేందుకు తోడ్పడే విధంగా వాటిని అమలుపరిచారా? ప్రాజెక్టు వ్యవస్థలో సమస్యలకు కారణమవుతున్న లొసుగులను గుర్తించి, వాటిని సరిదిద్దే చర్యలను సూచించాలి. ముఖ్యంగా భూగర్భ సొరంగాల కింద, పైన ఉన్న వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. భూగర్భ సొరంగాలు కూలిపోతే ఇది జరగదని ఆశిద్దాం శతాధిక లక్షల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాజెక్ట్ సదుపాయాలు అన్నీ పలు సంవత్సరాల పాటు వృథాగా మిగిలిపోతాయి. వాటి మరమ్మత్తులకు ఇవి సాధ్యమైన పక్షంలో వేల కోట్ల రూపాయల వ్యయమవుతుంది. ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా ప్రాజెక్ట్ కట్టడాలలోని లొసుగులను గుర్తించాలి. అలాగే విద్యుత్ వ్యవస్థలు భద్రంగా ఉన్నాయో లేదో చూడాలి. ఇది చాలా కీలకమైన విషయం. భౌతిక సదుపాయాలన్నీ సక్రమంగా పని చేస్తున్నా, విద్యుత్ వ్యవస్థలో లోపాలు ఉంటే అనూహ్య ప్రమాదాలు సంభవించే అవకాశముంది. అత్యవసర పరిస్థితి తలెత్తితే దాన్ని అధిగమించేందుకు వివిధ ప్రత్యామ్నాయాలను అన్వేషించాలి.ఆర్థిక అంశాలు: కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి సాగునీటి సరఫరా ప్రారంభమయినప్పుడు, అందుకయ్యే వ్యయం ఎకరాకు పంటకు రూ.40 నుంచి రూ.70 వేల దాకా అవుతుంది. ఇది చాలా భారీ వ్యయం. ఈ వ్యయాన్ని తగ్గించే సూచనలు చేయాలని నిపుణుల సంఘాన్ని కోరాలి. ప్రాజెక్ట్ లక్ష్యాల విషయంలో రాజీపడకుండా ఈ సరఫరా వ్యయాన్ని తగ్గించడం చాలా ముఖ్యం. ఇంకా సాగుపద్ధతులు తదితర అంశాలలో కూడా ప్రత్యామ్నాయాలను అన్వేషించాలి. నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణా వ్యయాలను తగ్గించి, వాటి పనితీరును మెరుగుపరిచేందుకు అవసరమైన ప్రత్యామ్నాయ విధానాలను వివిధ దేశాలలో అమలుపరుస్తున్నారు. వాటన్నిటినీ సమగ్రంగా పరిశీలించి మనకు ఉపయోగకరమైన ప్రత్యామ్నాయ విధానాన్ని రూపొందించాలి.

## భవిష్యత్తునూ భయపెడుతున్న ట్రంపు భూతం!




సాధారణ ఎన్నికలు జరిగి మూడేళ్లు దాటిపోయింది కాబట్టి, 2024 కోసమని మనదేశంలోని రాజకీయవర్గాల్లో ఒక ఆలోచన, కొంత హడావిడి మొదలయ్యాయంటే అర్థం చేసుకోవచ్చు. రెండోసారి గెలిచిన ప్రభుత్వానికి వ్యతిరేకత గండం మరింత ఉంటుంది. కాస్త అప్రమత్తంగా ఉండాలని అధికారపక్షమూ, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతిపక్షాలూ ప్రయత్నించడం సహజం. శ్వేతభవనంలోకి అడుగుపెట్టి, పట్టుమని పద్దెనిమిది మాసాలు కాకమునుపే, అధ్యక్షుడు జో బైడెన్ వారసుడెవరు అన్న ప్రశ్న అమెరికన్ సమాజాన్ని వేధించడం మొదలుపెట్టింది. డొనాల్డ్ ట్రంప్ తన అధికారకాలంలోను, 2020 ఎన్నికల సందర్భంగాను సృష్టించిన కల్లోల వాతావరణం ఇంకా వెంటాడుతూనే ఉన్నది. అది కల్లోలం కాదు, ఉత్తమ పరిపాలన అని అనుకునేవారి సంఖ్య సామాన్యంగా ఏమీలేదు. తమ దగ్గర నుంచి అధికారాన్ని అపహరించారని, 2020 ఎన్నికలు బూటకమని రిపబ్లికన్ అభిమానులు బలంగా నమ్ముతున్నారు. ట్రంప్ మరోసారి అధ్యక్ష అభ్యర్థి అవుతారని, అవ్వాలని కూడా కోరుకుంటున్నారు. ఈ చర్చ అంతా కూడా, కొంత భయంతోను, కొంత కుతూహలంతోనూ జరుగుతోంది. బైడెన్ జనాదరణ బాగా తగ్గిపోతున్నట్టు ఈ మధ్య జరిగిన ఒక సర్వే చెబుతోంది. 'న్యూయార్క్ టైమ్స్ – సీనా కాలేజీ' జరిపిన ఆ సర్వే, కేవలం బైడెన్ ప్రాతినిధ్యం వహిస్తున్న డెమొక్రాటిక్ పార్టీ ఓటర్లలోనే జరిగింది. నూటికి 64 మంది వచ్చే ఎన్నికలలో డెమొక్రాటిక్ పార్టీ కొత్త అధ్యక్ష అభ్యర్థిని ఎంచుకోవాలని ఈ సర్వేలో సూచించారు. అయితే, 2024లో డొనాల్డ్ ట్రంప్ కనుక మళ్ళీ రిపబ్లికన్ అభ్యర్థి అయితే మాత్రం బైడెన్‌కు ఓటు వేస్తామని 90 శాతం మంది డెమొక్రాటిక్ ఓటర్లు చెప్పారు. ఈ సర్వే వెల్లడి తరువాత, మీడియా అంతటా బైడెన్ పనితీరు సమీక్షలు పెరిగిపోయాయి. ఎక్కడికి వెళ్లినా బైడెన్‌కు ఇవే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో కూడా మీరు నిలబడతారా, ట్రంప్ నిలబడితే తలపడతారా అని ఇజ్రాయెల్ మీడియా కూడా అడిగింది. ట్రంప్ ప్రత్యర్థి కానీ, కాకపోనీ, బైడెన్‌కు మళ్ళీ పోటీపడాలని ఉన్నది. కానీ, మన దేశంలోవలె, అక్కడ, ప్రభుత్వాధినేతే, అధికార పార్టీ ఎంపికలను ఏకపక్షంగా చేయలేరు. అదొక దశలవారీగా జరిగే ప్రజాస్వామిక ప్రక్రియ. ప్రభుత్వ పనితీరు మీద పార్టీ అభిమానుల్లో, సాధారణ ఓటర్లలో ఉన్న అభిప్రాయం, విజయావకాశాలు, నాయకత్వ లక్షణాలు వంటి అనేక అంశాలు అభ్యర్థి తుది ఎంపికను ప్రభావితం చేస్తాయి. అధ్యక్ష అభ్యర్థి నిర్ధారణకు ఇంకా రెండేళ్ళ వ్యవధి ఉన్నది. సంప్రదాయవాదం, తిరోగమనవాదం వెనుకబడిన దేశాలలో, ఇంకా పూర్తి ఆధునికం కాని దేశాల్లో అధికంగా ఉంటాయని అనుకుంటాము. అది నిజం కాదని అమెరికన్ సమాజాన్ని చూస్తే అర్థం అవుతుంది. ఇక్కడ రిపబ్లికనిజం, శ్వేతజాతి అహంకారానికి, మతతత్వానికి, కాలం చెల్లిన విలువలకు ప్రతినిధిగా మారుతూ వచ్చింది. ట్రంప్ ఆ క్రమానికి ప్రతినిధి, ప్రోత్సాహకుడు కూడా. ట్రంప్ స్థిరపరచిన విలువలు లోలోతులకు పాతుకుపోయాయి. ట్రంప్ చేసిన నియామకాలు, ముఖ్యంగా న్యాయవ్యవస్థలో చేసిన నియామకాలు వికృత ఫలితాలను ఇస్తున్నాయి. గర్భస్రావ నిషేధానికి అనువుగా గతనెలలో అమెరికన్ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, అనంతరం వివిధ రిపబ్లికన్ రాష్ట్రాలు చేసిన చట్టాలు పెద్ద సామాజిక కలవరానికి కారణమవుతున్నాయి. పదిసంవత్సరాల బాలిక లైంగిక దాడికి గురయి, గర్భవతి అయిన సంఘటనలో, గర్భస్రావం కోసం నిషేధం లేని డెమొక్రటిక్ రాష్ట్రానికి వెళ్లవలసి రావడం మీద న్యాయస్థానాల్లోనూ, బయటా కూడా పెద్ద చర్చ జరిగింది. అమెరికా పట్టింపును చూస్తే, ఎటువంటి విధినిషేధాలు లేకుండా, అవసరాన్ని బట్టి, కొన్ని నిబంధనలకు లోబడి, గర్భస్రావాన్ని భారతదేశం ఏనాడో అనుమతించడం ఆశ్చర్యం కలిగిస్తుంది.గర్భస్రావ పిండాల నుంచి సేకరించిన కణసముదాయాన్ని పరిశోధనలో ఉపయోగించారన్న కారణంతో కొందరు సైనికులు కొవిడ్ టీకాలను నిరాకరించడంపై అమెరికాలో పెద్ద చర్చ జరుగుతోంది. సైనికదళాలలో టీకా తప్పనిసరి అయినందున, కొన్ని వేలమంది టీకాను నిరాకరించి ఉద్యోగాలు కోల్పోనున్నారు. దూడల రక్తం కొన్ని టీకాల తయారీలో ఉపయోగిస్తారన్న వార్తలు భారతీయ సమాజంలో పెద్ద కలవరం కలిగించలేదన్నది ఈ సందర్భంగా గుర్తుకురావాలి. అమెరికాలో కొవిడ్ వ్యాప్తికి రిపబ్లికన్ రాష్ట్రాల ప్రజల సహాయనిరాకరణ కూడా కారణమన్న వాదన ఉన్నది. టీకాలు ఉపయోగకరమా, ప్రమాదకరమా అన్న ప్రశ్న నుంచి కాదు వారి వ్యతిరేకత, అసలు కొవిడ్ వైరసే మిథ్య అన్నది రిపబ్లికన్ల వాదన. డెమొక్రాట్లు మాత్రమే మాస్కులు నిష్ఠగా ధరిస్తారన్నది ఒక అభిప్రాయం. మన దేశంలో పెరుగుతున్న 'రిపబ్లికనిజం' రీత్యా, అమెరికా ఉదాహరణల నుంచి అప్రమత్తం కావాలి. భారతీయ ఉదాహరణల ప్రభావం అక్కడ కూడా ఉన్నదనుకోండి.రాజకీయంగా డెమొక్రాట్ల పాలన వచ్చినా, సమాజంలో లోలోతులకు ట్రంపిజమ్ చొచ్చుకుపోయింది. ఇప్పుడు దేశవ్యాప్తంగా జరుగుతున్న రకరకాల మధ్యంతర ఎన్నికలలో ట్రంప్ మద్దతుదారులే రిపబ్లికన్ అభ్యర్థులుగా ఎంపిక అవుతున్నారు. ట్రంప్ జైత్రయాత్ర కొనసాగితే, అతనితో పోటీ పడదగిన అభ్యర్థి డెమొక్రాటిక్ పార్టీలో ఎవరూ లేరు, బైడెన్ తప్ప. పాపం, 1980ల నుంచి అనేకమార్లు అధ్యక్ష అభ్యర్థి కాబోయి, చివరకు 2020లో అవకాశం పొందిన బైడెన్ ప్రఖ్యాతి అంతా ట్రంప్‌ను పడగొట్టడంతోనే ముడిపడిపోయింది. ఆ ఎన్నిక అబద్ధం అనీ, అపహరణ అనీ రిపబ్లికన్లు అంటున్నారు కాబట్టి, మరోసారి గెలిచి చూపడం తనకు నైతికంగా అవసరమని బైడెన్ అనుకుంటున్నారు. తాను గెలిచి చూపడం ద్వారా 2020 ఎన్నిక బూటకం అని నిరూపించాలని ట్రంప్ అనుకుంటున్నారు. ట్రంప్ గెలిస్తే, అమెరికన్ సామాజిక, ప్రజాస్వామిక విలువలకు పెనుప్రమాదం అని అక్కడి ఉదారవాదులు భయపడుతున్నారు. రిపబ్లికన్ పార్టీలో కూడా మరొక బలమైన అభ్యర్థి పేరు ఇప్పటికయితే వినిపించడం లేదు.విలువల ఘర్షణ ఒకపక్కన జరుగుతుండగా, ద్రవ్యోల్బణం అమెరికాను అతలాకుతలం చేస్తున్నది. ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచదేశాలన్నిటితో పాటు అమెరికాను నష్టపరుస్తున్నది. ఇన్నిన్ని పన్నులు, సుంకాల తరువాత భారత్‌లో పెట్రో ఉత్పత్తుల ధరలు ఎట్లా ఉన్నాయో అమెరికాలోనూ దాదాపుగా అంతే ఉన్నాయి. కొవిడ్ కారణంగా దెబ్బతిన్న ఆర్థికరంగం కోలుకోలేదు. వడ్డీరేట్లు పెరిగిపోతున్నాయి. నిత్యావసరాల ధరలు పెరిగిపోయాయి. ఈ పరిణామాలకు బైడెన్ పద్దెనిమిది నెలల పాలన ఏ రకంగానూ కారణం కాకపోయినా, సాధారణ అమెరికన్ అటువంటి విచక్షణ చూపించలేదు. ట్రంప్ చేసిన చెడుగులను కొన్నిటిని అయినా చెరిపివేయాలని బైడెన్ ప్రయత్నించారు కానీ, ఆయనకు సెనెట్‌లో సహకారం లభించడం లేదు. రాజకీయ విభేదం లేకుండా అందరూ సమర్థించవలసిన అంశాల విషయంలో కూడా బైడెన్‌కు సహాయనిరాకరణే ఎదురవుతున్నది. 2021 జనవరిలో కేపిటల్ హిల్ మీద జరిగిన దాడి నేపథ్యం గురించిన విచారణలో అనేక సత్యాలు వెల్లడవుతున్నాయి, సత్యాన్ని మరుగుపరిచేందుకు ట్రంప్ చేసిన ప్రయత్నాలు కూడా బట్టబయలవుతున్నాయి. ఆ విచారణ క్రమం తప్ప ట్రంప్ ప్రభావాన్ని బలహీనపరిచే పరిణామాలేమీ జరగడం లేదు. బైడెన్ మంచి బాలుడు. సాత్వికంగా మెలగాలనుకుంటాడు. అసమర్థతో, సహకారలోపమో మంచిపనులూ చేయలేదు. మెతకదనం వల్ల ట్రంప్‌కు గురిపెట్టే రాజకీయమూ నడపలేదు. ట్రంప్ పేరు కూడా ప్రస్తావించడు బైడెన్. 'మునుపటాయన' అంటాడు. ఇంటి సంగతి తరువాత చూద్దాం, రచ్చలో అయినా గెలుద్దాం అని బైడెన్ పశ్చిమాసియా పర్యటనకు వెళ్లాడు. ఉక్రెయిన్ ఆక్రమణ తరువాత జపాన్‌లో క్వాడ్ సమావేశం పెట్టి, ప్రతిష్ఠను కాపాడుకునేందుకు చేసినటువంటి ప్రయత్నమే ఇది కూడా. సౌదీ అరేబియా, యుఎఇ ఇజ్రాయిల్‌తో సంబంధాలకు సిద్ధపడుతున్నమాట నిజమే కానీ, అది మొత్తంగా అమెరికా ప్రయోజనాల కోసం ఉద్దేశించింది కాదు. సౌదీ, ఇతర అరబ్ దేశాలు ఇరాన్‌తో కూడా పూర్వ వైరాన్ని కొనసాగించడానికి సుముఖంగా లేవు. ఇజ్రాయిల్‌తో ఒక మాట, పాలస్తీనా అధ్యక్షుడితో మరో మాట వల్ల ఫలితం ఏమీ లేకపోయింది. జమాల్ ఖషోగ్గి అనే అసమ్మతివాదిని చంపింది నువ్వేనట కదా అని తాను సౌదీ రాజును అడిగానని బైడెన్ చెప్పుకున్నాడు. అవును, ఆయన అడిగారు, ఇరాక్‌లో అబూ గ్రాయిబ్ జెయిల్‌లో మీరు చేసింది మాత్రం మానవహక్కుల ఉల్లంఘన కాదా అని మేము ఆయనకు జవాబిచ్చాము అని సౌదీ ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. పాలస్తీనా అధ్యక్షుడిని కలిసిన మరునాడే, ఆ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానిస్తూ, ట్రంప్‌కు చిరునవ్వు జోడిస్తే బైడెన్ అవుతారు అని అన్నారు. రష్యా నుంచి కానీ, ఇరాన్ నుంచి కానీ దూరంగా ఉండడానికి అరబ్ దేశాలేవీ హామీ ఇవ్వకుండానే బైడెన్ తిరిగి వచ్చారు. ఆయన వాషింగ్టన్ డిసి చేరారో లేదో రష్యా అధినేత పుతిన్ ఇరాన్‌కు వెళ్లాడు. ఇక్కడ, ఉక్రెయిన్ ప్రథమ మహిళకు బైడెన్ పుష్పగుచ్ఛం ఇస్తున్న సమయంలోనే, ఇరాన్ అధ్యక్షుడు ఉక్రెయిన్ ఆక్రమణ ఎంతటి ధర్మబద్ధమో చెబుతున్నాడు.ఇంటా బయటా కూడా ఏమంత అనువైన వాతావరణం లేని స్థితిలో బైడెన్ ప్రయాణం సాగుతోంది. హుందా, మృదువైన నడవడికే ఆయనకు సానుకూలత అవుతుందా, లేదా, సమాజం మరొక విదూషక ప్రతినాయకుడినే కోరుకుంటుందా చూడాలి!

## చెక్కు చెదరని కాకతీయ చెరువులు

ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. అన్ని మేజర్ రిజర్వాయర్లకు భారీగా వరద వస్తుండడంతో జలాలను క్రిందికి వదులుతున్నారు. ఈ భారీ వర్షాలకు పలు రాష్ట్రాల్లో చెరువులు, కుంటలు తెగడంతో ఆయా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆస్తి, పంట నష్టం జరిగాయి. అయితే, తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల్లో కాకతీయులు నిర్మించిన చెరువులు మాత్రం ఇప్పటికీ ఏమాత్రం చెక్కుచెదరకుండా ఉన్నాయి. ఈ చెరువులు నిర్మించి దాదాపు ఎనిమిది శతాబ్దాలైనప్పటికీ ఏ ఒక్క చెరువుకు కూడా గండ్లు పడడం గానీ, తెగడం గానీ జరిగిన ఉదంతాలు లేవు.కాకతీయులు నిర్మించిన చెరువుల నిర్మాణాల్లో అద్భుతమైన శాస్త్రీయ పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. ఎంతటి భారీ వరద చెరువుల్లోకి వచ్చినా ఆ వరద ఉధృతి చెరువు కట్టలపై లేకుండా మళ్లించారు. భౌగోళికంగా సహజసిద్ధంగా ఉన్న గుట్టలను ఎంచుకొని వాటి నడుమ అతి తక్కువ పొడవు ఆనకట్టలు నిర్మించి పెద్ద చెరువులను నిర్మించారు. ఇప్పటికీ ఏ ఒక్క చెరువూ స్వల్పంగా కూడా దెబ్బతినకపోవడం ఇప్పటి ఇంజనీరింగ్ నిపుణులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. తూముల నిర్మాణాలకు పాలక రాళ్లు పేర్చి, వాటి మధ్య సీసం, బెల్లం మొదలైన పదార్థాలతో పూడ్చి నీరు ఏమాత్రం వృధా కాకుండా, లీక్ కాకుండా అరికట్టారు. ఇప్పటి మాదిరిగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం లేని రోజుల్లో దాదాపు 50 – 60 అడుగుల ఎత్తు చెరువు కట్టలను రాతిరోలర్లు, ఏనుగులు, గుర్రాలు, దున్నపోతులతో తొక్కించి పటిష్ఠపర్చారు. ఇక, కాకతీయుల నీటి నిర్వహణ విధానంపై ఇప్పటికీ ఎంతోమంది పాశ్చాత్య శాస్త్రవేత్తలు కూడా అధ్యయనం చేస్తూనే ఉన్నారు.కాకతీయులు తటాకాన్ని సప్త సంతానాలలో ఒకటిగా భావించి కొండలు, గుట్టలను హద్దులు చేసుకొని అనేక చెరువులను తవ్వించారు. చెరువు నిర్మాణంలో స్థల నిర్ధారణ, గట్టి నేల, తీయటి నీరు, కాలువల నిర్మాణం, నీరు వృధాగా పోకుండా గొలుసుకట్టు చెరువులు నిర్మించడం కాకతీయుల ప్రత్యేకత. గణపతిదేవుడి సోదరి మైలాంబ లాంటి మహిళలు సైతం బయ్యారం, మాటెడు, ధర్మసాగర్ లాంటి చెరువులు నిర్మించారు. కాకతీయులు నిర్మించిన చెరువుల్లో ప్రధానమైనవి పాకాల, లక్నవరం, రామప్ప, గణపవరం, పానగల్లు, ఉదయసముద్రం, శనిగరం, ఘనపూర్, ధర్మసాగర్, భీం ఘనపూర్, బయ్యారం, నాగారం, తదితర చెరువులున్నాయి. ఉదాహరణకి ఓ రెండు చెరువుల నిర్మాణం చూద్దాం.పాకాల చెరువును 1213లో మున్నేరు వాగుపై నిర్మించారు. ఇది అత్యంత పెద్దది. 268.80 కిలోమీటర్ల మేర పరీవాహక ప్రాంతం (క్యాచ్‌మెంట్ ఏరియా) ఉన్నది.

20.9 మిలియన్ చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ చెరువు వ్యాపించి ఉంది. 95.5 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటి సామర్థ్యం ఉన్న ఈ చెరువుకు ఐదు కాలువలున్నాయి. వీటి ద్వారా 4,658 హెక్టార్ల భూమి సాగుకు తొలుత ఉద్దేశించినా ప్రస్తుతం, 22,410 ఎకరాలకు 12 గ్రామాల్లో నీరందుతోంది. ఈ చెరువును కూడా రెండు గుట్టల నడుమ నిర్మించారు. మధ్యలో కూడా ఒక పెద్ద గుట్ట ఉన్నది. ఇది భారీ వరద ప్రవాహ వేగ ఉధృతిని నియంత్రిస్తుంది. పైగా వరద నీటిని రెండు చివర్లకూ సమానంగా మళ్ళేలా ఉపయోగపడుతుంది. దీనితో వరద ఉధృతి చెరువుకట్టపై పడదు. 100.36 చదరపు కిలోమీటర్ల క్యాచ్‌మెంట్ ఏరియా కలిగి ఉన్నది గణపురం చెరువు. అధికారిక లెక్కల ప్రకారం నాలుగు వేల ఎకరాలకు సాగు నీరందిస్తోంది. ప్రస్తుతం ఈ చెరువు ద్వారా ఏడు వేల ఎకరాలకు సాగునీరందుతోంది. మొత్తం 41.84 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటి నిల్వ ఉన్న ఈ చెరువుకు మత్తడి (అలుగు పారే విధానం) ఇతర చెరువులకు భిన్నంగా చెరువుకట్ట మధ్యలో ఉంటుంది. కాకతీయుల సాంకేతిక నిపుణత, నాణ్యత, అభివృద్ధి, అంకితభావం, ప్రజాక్షేమం... వీటన్నింటినీ నేటి ఇంజనీర్లు ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చేసినప్పుడే మనం కాకతీయుల నిజమైన వారసులమవుతాం.

## మాస్కులు తయారుపై అవగాహన సదస్సు..




ఖమ్మం, జూలై 21 (ప్రజా పాలన న్యూస్): జనశిక్షన్ సంస్థాన్ ఖమ్మం జిల్లా వారి ఆధ్వర్యంలో గురువారం తిరుమలయపాలెం మండలంలోని పాతర్లపాడు, జల్లేపల్లి,, హైదరాసాయి పేట, తిప్పారెడ్డి గూడెం గ్రామాలలో స్వచత పక్వాడ కార్యక్రమాలలో భాగంగా కోవిడ్ 19 పై అవగాహన సదస్సును నిర్వహించి లబ్ధిదారులతో ఫేస్ మాస్క్ల తయారు చేయించారు. ఈ సందర్భంగా జనశిక్షణ సంస్థన్ ఖమ్మం జిల్లా డైరెక్టర్ వై. రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రజలందరు విధిగా మాస్క్ల దరించాలని, శానిటైజర్స్ ఉపయోగించాలని బౌతిక దూరం పాటించాలని సూచించారు. అందరు ఆరోగ్యాంగా ఉండాలని, మనపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నీటిని తొలగించాలని, యువత ఉద్యోగం, స్వయం ఉపాధి రంగాలలో స్థిరపడాలనుకునే వారు ఎప్పుడికప్పుడు తమ నైపుణ్యాలను మెరుగుపరాక్చుకొని అంది వచ్చే అవకాశాలను వినియోగించుకొవాల న్నారు. మారుమూల గ్రామాలలో ఉన్న మహిళలు, యువతీ, యువకులు, అన్ని వర్గాల ప్రజలందరు ఈ శిక్షణ లో చేరి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని స్వయం శక్తితో ప్రతివారు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో జె యస్ యస్ స్టాఫ్,రిశోర్స్ పర్సన్స్ జాస్మిన్, సౌందర్య, భవాని, కవిత, రమేష్, రమాదేవి, యస్ కె. రజియా గ్రామ ప్రెసిడెంట్, సెక్రటరీ పెద్దలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టాలి



పాలేరు జూలై 21 ప్రజాపాలన ప్రతినిధి :ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటు లో ప్రవేశపెట్టాలని ఎంఎస్పీ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ పగిడికత్తుల ఈదయ్య డిమాండ్ చేశారు. తొలుత నేలకొండపల్లి లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రిలే నిరహరదీక్ష ను . చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు.పొట్టపింజర బాలస్వామి, తోళ్ల వెంకన్న, పి. సైదులు, సురేష్, గుండె పొంగు .శ్రీకాంత్, నాగరాజు, లక్ష్మి, రాములమ్మ, కాంతమ్మ, నాగమ్మ, ఉప్పలమ్మ.శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటు లో ప్రవేశపెట్టాలని ఎంఎస్పీ పాలేరునియోజకవర్గ కన్వీనర్ పగిడికత్తుల ఈదయ్య డిమాండ్ చేశారు. తొలుతనేలకొండపల్లి లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రిలే నిరహరదీక్ష ను . చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు.పొట్టపింజర బాలస్వామి, తోళ్ల వెంకన్న, పి. సైదులు, సురేష్, గుండె పొంగు .శ్రీకాంత్, నాగరాజు, లక్ష్మి, రాములమ్మ, కాంతమ్మ, నాగమ్మ, ఉప్పలమ్మ. శాంతమ్మ పాల్గొన్నారు.

## రెండో రోజుకి చేరిన మిషన్ భగీరథ కార్మికుల సమ్మె



మధిర జులై 21 ప్రజాపాలన ప్రతినిధి మిషన్ భగీరథ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని కోరుతూ మిషన్ భగీరథ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. మిషన్ భగీరథ టిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు జిల్లేపల్లి బాబురావు అధ్యక్షతన మధిర మండలం మాటూరు క్రాస్ రోడ్ వద్దగల మిషన్ భగీరథ ఓహెచ్ బిఆర్ ముందు ఎర్రుపాలెం మధిర బోనకల్ మండలాల్లో పనిచేస్తున్న సుమారు 80 మంది కార్మికులతో విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. మిషన్ భగీరథ కార్మికుల సమ్మెకు సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు సంఘీభావం తెలిపి తక్షణమే కార్మికుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమ్మెకు సిపిఐ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతుందని ఆయన వెల్లడించారు. అనంతరం ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులు కార్మికులుతో జరిపిన చర్చలు విఫలం అయ్యాయి ఈ సందర్భంగా మిషన్ భగీరథ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జల్లేపల్లి బాబురావు మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు ఇచ్చేవరకు సమ్మె విరమించేది లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల బాధ్యుడు కొండూరు నాగేశ్వరావు మారాబత్తుల వెంకటేశ్వర్లు మధిర మండల బాధ్యులు రాయబారపు కుమార్, కొంగర రవి, ముల్లంగి మోషే బోనకల్ మండల బాధ్యులు పుట్టా వెంకటరత్నం, దారా ప్రకాష్ తో పాటు మూడు మండలాల కార్మికులు పాల్గొన్నారు.

## కరోనా బాధిత కుటుంబానికి భీమా చెక్కు అందజేత

### జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్పాయ్



ఆసిఫాబాద్ జిల్లా జులై21(ప్రజాపాలన, ప్రతినిధి) : కరోనా సమయంలో వైరస్ కారణంగా మృతి చెందిన బాధిత కుటుంబానికి బీమా నగదు చెక్కు అందజేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ వాజ్పాయ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సర్ఫ్ సి సి గా విధులు నిర్వహించిన లింగాపూర్ మండల సి సి మెస్రం కాశీరం గత సం రం, కరోనాతో మృతి చెందగా గురువారం కాశీరాం భార్యకమలకు శ్రీనిధి నుండి బీమా నగదు రూ 1 లక్ష 50 వేలు విలువగల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి అధికారి, సహాయ అధికారి, శ్రీనిధి ఆర్ఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వర్షపు నీటి చుక్కను వినియోగించడం కోసమే జలశక్తి అభియాన్

### జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, జులై21, ప్రజాపాలన:ప్రతి వర్షపు నీటి చుక్కను పొదుపు చేసి వినియోగించడం కోసం ప్రభుత్వం జలశక్తి అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి అన్నారు. జలశక్తి అభియాన్ కార్యక్రమం క్రింద జిల్లాలో జరుగుచున్న పనుల పరిశీలనార్థం కేంద్ర బృందం సభ్యులు డిఫెన్స్ మంత్రిత్వ శాఖ సంచాలకులు ప్రీతమ్ సింగ్, సి.జి.డబ్ల్యు.డి. జియో హైడ్రాలజీ శాస్త్రవేత్త సుధీర్ కుమార్, జిల్లా అటవీ అధికారి శివాని డొంగ్రే, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి లతో కలిసి గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుచున్న జలశక్తి అభియాన్ పనులను పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర బృందం సభ్యులు ఈ నెల 21 నుండి 23 వరకు పనులను పరిశీలించి కేంద్రానికి నివేదిస్తారని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన జలశక్తి అభియాన్ పైలట్ ప్రాజెక్టను దేశంలోని అన్ని జిల్లాలలో విస్తరించడం జరుగుతుందని తెలిపారు., మార్చి 2020 న దేశ వ్యాప్తంగా ఈ పథకం ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం ద్వారా వర్షపు నీరు ఎప్పుడు, ఎక్కడ పడినా పొదుపు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మిషన్ అమృత్ సరోవర్ పథకం క్రింద 76 వాటర్ బాడీసు అభివృద్ధి, పునఃరుద్ధరణ చేయుడం జరుగుతుందని, వివిధ శాఖల సమన్వయంతో 63 లక్షల మొక్కలు నాటడం జరుగుతుందని, అటవీ శాఖ ఆధ్వర్యంలో 41 మినీ-పెర్కొలేషన్, 13 పెర్కొలేషన్, 12 చెక్ డ్యామ్ నిర్మాణం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నీటి వనరుల అభివృద్ధి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వివిధ రకాల నీటి పొదుపు కార్యక్రమాల క్రింద 4 వేల 117 పనులు మంజూరు కాగా 3 వేల 434 పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జలశక్తి అభియాన్ కార్యక్రమ నిర్వహణ, పనులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి నారాయణ, జిల్లా పంచాయతీ రాజ్, భూగర్భ జల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాపల్లి ఉపాధి హామీ పథకంలో 'అవినీతి' బహిర్గతం

### రసాభాసగా ఉపాధి హామీ పథకం గ్రామసభ





బోనకల్ , జులై 21 ప్రజాపాలన ప్రతినిధి: ఉపాధి హామీ గ్రామ సభకు రాపల్లి గ్రామ సర్పంచ్ టిఆర్ఎస్ జిల్లా నాయకుడు మందడపు తిరుమలరావు తన అనుచరులతో ముందుగానే పట్టుడు కర్రలతో పథకం ప్రకారం వచ్చారు. పోలీసుల ఎదుటనే దాదాపు గంటపాటు కర్రలతో ఏనుగు రవి ఇంటిపై దాడులకు విఫల యత్నం చేశారు. మండల పరిధిలోనే రాపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయము వద్ద ఉపాధి హామీ గ్రామసభ గురువారం గ్రామ సర్పంచ్ మందడపు తిరుమలరావు అధ్యక్షతన జరిగింది. ఉపాధి హామీ పథకంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని విమర్శలు ఉండటంతో గ్రామ సభలో తన ప్రత్యర్థి వర్గానికి చెందినవారు నిలదీస్తారని పసిగట్టిన సర్పంచ్ తిరుమలరావు పథకం ప్రకారం తన అనుచరులతో పట్టుడు కర్రలతో గ్రామ మహాసభకు రప్పించారు. తిరుమలరావు వర్గానికి చెందిన కొంతమంది పథకం ప్రకారమే తమ మోటారు సైకిళ్లకు కర్రలు కట్టుకొని గ్రామ సభకు వచ్చారు. మరికొందరు కర్రలు పట్టుకొని నేరుగా గ్రామ సభకు వచ్చారు. వీరందరూ మామూలుగానే గ్రామ సభకు హాజరయ్యారు. కానీ తిరుమల రావు వర్గానికి చెందిన వారందరూ కర్రలు పట్టుకొని గ్రామ సభ చుట్టు, రోడ్డుపై పహరా కాచారు. గ్రామసభలో తనిఖీ బృందం ఉపాధి హామీ పథకంలో తనిఖీ వివరాలను ఒక్కొక్కటి చదువుతున్నారు. తనిఖీ బృందం సభ్యుల ఇంటింటికి వెళ్లి తనిఖీ చేసిన సమయంలో రాతపూర్వకంగా తాము ఉపాధి హామీ పనులకు వెళ్లలేదని కొంతమంది రాసి సంతకం పెట్టి ఇచ్చారు. ఆ వివరాల ప్రకారం బృందం సభ్యులు 14 మంది పేర్లు చదవగా అందులో 8 మంది అసలు తాము ఉపాధి పనులకు వెళ్లలేదని లిఖితపూర్వకంగా రాసిచ్చారని చదివారు. దీంతో నెమ్మది నెమ్మదిగా వివాదం రాసుకుంటూ వచ్చింది. గ్రామసభ వేదిక పైనే బ్రాహ్మణపల్లి సహకార సంఘ అధ్యక్షుడు రాపల్లి నివాసి ఏనుగు నాగేశ్వరరావు పేరు కూడా తనిఖీ బృందం సభ్యులు చదివారు. రెండు వారాలలో 12 రోజులు పనికి వచ్చినట్లు అతనికి బిల్లు కూడా చెల్లించినట్లు రికార్డులలో ఉందని, కానీ తాము నాగేశ్వరరావు వద్దకు వెళ్లి తనిఖీ చేయగా తాను అసలు ఉపాధి హామీ పనులకు వెళ్లలేదని చెప్పారని తనిఖీ బృందం సభ్యుడు చదివాడు. ఇదే విషయాన్ని ఏనుగు నాగేశ్వరరావు కూడా వేదిక పైనే తాను పనికి వెళ్లలేదని స్పష్టం చేశాడు. దీంతో తిరుమల రావు ప్రత్యర్థి వర్గం గట్టిగా నిలదీసింది. పనికిరాని వారి పేరుతో పనికి వచ్చినట్లు మాస్టర్ల వేచి డబ్బులు స్వాహా చేశారని ప్రత్యర్థ వర్గానికి చెందినవారు తనిఖీ బృందం సభ్యులను నిలదీశారు. ఇదే సమయంలో తిరుమల రావు ఓ మహిళను పిలిపించి తాను ఉపాధి హామీ పనికి వెళ్లినట్లు గ్రామ సభలో చెప్పించారు. అయితే ఈ మహిళ తనిఖీ బృందం సభ్యులకు తాను ఉపాధి పనులకు వెళ్లలేదని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చినట్లు బృందం సభ్యుడు తెలిపాడు. ఈ సమయంలో తిరుమల రావు తన అసహనాన్ని పూర్తిగా కోల్పోయారు. ఇది పనికిరాని ప్రభుత్వమని ఆగ్రహంతో ఊగిపోతూ ఘాటుగా మాట్లాడారు. మూడు సంవత్సరాల నుంచి ఈ ప్రభుత్వం తనిఖీ ఎందుకు చేయలేదని మూడు సంవత్సరాల క్రితం విషయాలు ఇప్పుడు ఎలా గుర్తు ఉంటాయని తీవ్ర అసహనంతో ఊగిపోయారు. ఒక్కొక్క అవినీతి బయటపడుతుం డటంతో సహనం కోల్పోయిన తిరుమల రావు తన ఫోన్ ని వేదికపై గల బల్లపై బలంగా విసిరి వేశాడు. ఉపాధి హామీ పథకంలో ఒక్కొక్కటి అవినీతి బహిర్గతం అవుతుండటంతో తిరుమల్ రావు వర్గం అసహనం కోల్పోయి పట్టుడు కర్రలతో ప్రశ్నించిన ప్రత్యర్థి వర్గానికి చెందిన వారిపై దాడులకు ప్రయత్నించారు. ప్రత్యర్థి వర్గానికి నాయకత్వం వహిస్తున్న ఏనుగు రవి ఇంటిపై దాడి చేసేందుకు దాదాపు గంట పాటు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పట్టడు కర్లతో గ్రామసభ వద్ద, రోడ్డుపై స్వైర విహారం చేశారు. ఏఎస్ఐ కొండేటి వీరస్వామి కానిస్టేబుల్ రమేష్ బాబు ఎంత వారిస్తున్న ఆగకుండా కర్రలతో వారు దాడులు చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు. చివరకు తిరుమల రావు గ్రామపంచాయతీ గోడదూకి ఏనుగు రవి ఇంటి పై దాడి చేసేందుకు ప్రయత్నించాడు. దీంతో రవి వర్గం ఎదురు దాడికి ప్రయత్నించడంతో ఆగిపోయాడు. గ్రామసభ అదుపు తప్పటంతో గ్రామస్తులు వైరా ఏసిపి ఎంఎ రెహమాన్ కు సమాచారం అందించారు. ఆయన వెంటనే స్పందించి హుటాహుటిన మరికొంత సిబ్బందిని రాపల్లి పంపించారు. వారు వచ్చే సమయానికి కూడా సర్పంచి వర్గానికి చెందినవారు కర్రలతో గ్రామసభ చుట్టూ కాపలా కాశారు. ఇదే సమయంలో రాష్ట్ర ఆడిటింగ్ ప్రోగ్రాం ఆఫీసర్. ఏపీవో బసవొజు కృష్ణకుమారి, టెక్నికల్ అసిస్టెంట్లు గ్రామ సభ వద్దకు చేరుకున్నారు. రాష్ట్ర ఆడిటింగ్ ఆఫీసర్ లిఖితపూర్వ కంగా ఫిర్యాదు చేయమని కోరారు మరలా పూర్తిస్థాయిలో విచారణ నిర్వహిస్తామని ప్రతి వర్గానికి ఆయన హామీ ఇచ్చారు. చివరకు ఇరు వర్గాల వాదనలతో గ్రామసభ రసాభాసగా ముగిసింది. తనిఖీ బృందం సభ్యులు పూర్తిస్థాయిలో వివరాలు చదవకుండానే గ్రామసభ ముగించారు.

## జిల్లా లో బిజెపి విజయోత్సవ సంబురాలు




మంచిర్యాల బ్యూరో, జులై21, ప్రజాపాలన: భారత రాష్ట్రపతిగా ఎన్డిఎ అభ్యర్థి మొదటి గిరిజన మహిళ, ద్రౌపది ముర్ము ఘన విజయం సాధించడంతో ఆపార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం బిజెపి నాయకులు మంచిర్యాల జిల్లా లో విజయోత్సవ సంబురాలు జరుపుతున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని అర్చన టెక్స్ చౌరస్తా నుండి ముఖరమ్ చౌరస్తా, వాటర్ ట్యాంక్, వెంకటేశ్వర్ టాకీస్ గుండా అర్చన టెక్స్ చౌరస్తా వరకు దండెపెల్లి మండలం కోయపోచ గూడెం గిరిజన మహిళలలతో కలిసి ర్యాలీ నిర్వహించి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ గిరిజన మహిళ రాష్ట్రపతిని చేయడం నరేంద్ర మోదీ నాయకత్వంలో కేవలం భారతీయ జనతా పార్టీకి సాధ్యం అని అన్నారు. ఇది విజయం దేశంలో గిరిజనుల అందరి అని అన్నారు. ఒక వైపు కేసిఆర్ రాష్ట్రంలో గిరిజనుల పై అక్రమ కేసులు పెడుతుంటే మరో వైపు మోడీ గిరిజనుల అభివృద్ధి కి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు బద్రి నాయక్, మున్నరాజా సిసోడియా, వంగపల్లి వెంకటేశ్వర్ రావు,బొయిని హారి కృష్ణ, రజినిష్ జైన్, తుల ఆంజనేయుయులు, గాజుల ప్రభాకర్, తుల మధుసూధన్, కోయపోచ గూడెం క్రిమినల్ గిరిజన మహిళలు మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు వర్సిటీ 15వ స్నాతకోత్సవం

హైదరాబాద్ సిటీ, జూలై 20 : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 15వ స్నాతకోత్సవం బుధవారం రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ డాక్టర్ తమిళిసై పలువురికి డాక్టరేట్లు, స్వర్ణ పతకాలను ప్రదానం చేశారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ గుండా చంద్రయ్యకు గౌరవ డాక్టరేట్ను ప్రదానం చేయగా, 73 మందికి డాక్టరేట్ పట్టాలను, 21 మందికి ఎంఫిల్ పట్టాలను, వివిధ విభాగాల్లో 112 మందికి గోల్డ్ మెడల్స్ను అందజేశారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, మంత్రుల పీఆర్ఓలు మహేశ్, లక్ష్మీనారాయణ, పలువురు ప్రముఖులు డాక్టరేట్లను అందుకున్నారు. కాగా, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఎన్. మృదుల డాక్టరేట్తో పాటు గోల్డ్ మెడల్నూ పొందారు. 'తిక్కన సీస పద్యాలు, పరిశీలన' అంశంపై ఆమె చేసిన పరిశోధనలకు ఈ గుర్తింపు లభించింది. మహా భారతంలో తిక్కన రాసిన 15 పర్వాలను, నిర్వచనోత్తర రామాయణాన్ని అనేక సార్లు చదివానని ఆమె వెల్లడించారు.

## జన్మభూమి రుణం తీర్చుకున్న ఎన్నారై భాగం రాకేష్




బోనకల్ ,జులై 21 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామంలో ఎస్సీ కాలనీలో సుమారు 30 వేల రూపాయల విలువ చేసి వీధిలైట్లను గ్రామ ప్రజలు సౌకర్యార్థం రాకేష్ ఇవ్వటం జరిగినది. గ్రామ అభివృద్ధిలో తన వంతు సహాయంగా అనేక రకాల సేవా కార్యక్రమాలను భాగం రాకేష్ నిర్వహించినారు. ఆంధ్ర సరిహద్దు అయిన కేఎల్ రావు రోడ్డుకి ఇంకా కొంతమంది గ్రామస్తులతో కలిసి కంప పీకటానికి ఆర్థిక సాయం అందించినాడు. అదేవిధంగా గ్రామంలో పేదరికంలో ఉన్న పేదవారికి ఆర్థిక సాయం నిత్యవసర వస్తువులను అందించినారని, రాకేష్ సేవలను గ్రామస్తులు అభినందించారు. ఎస్సీ కాలనీలో వీధిలైట్లను ఏర్పాటు చేసినందుకు రాకేష్ కు గ్రామ వైస్ సర్పంచ్ ఇస్రం బుజ్జి పంచాయితీ నెంబర్ గండమాల రాయప్ప, గండమాల ఆనందరావు, షేక్ రంజాన్, ఇష్టం భాస్కర రావులు కృతజ్ఞతలు తెలియజేసినారు.

## సెల్ఫోన్ తీసుకున్నారని.. మనస్తాపంతో 9వతరగతి విద్యార్థి ఆత్మహత్య

ఖమ్మం: అదేపనిగా సెల్ఫోన్ చూస్తుం డటంతో, అతడిని మందలించిన కుటుంబసభ్యులు అతడి వద్దనున్న సెల్ఫోన్ను లాక్కోవడంతో మనస్తాపానికి గురైన బాలుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణంలో బుధవారం జరిగింది. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఏరియాకు చెందిన బానోత్ శివలోకేష్కళ్యాణ్(14) 9వతరగతి చదువు తున్నాడు. బుధవారం పాఠశాల బంద్ కావడంతో ఇంట్లోనే ఉన్న అతడు అదేపనిగా సెల్ఫోన్ను చూస్తున్నాడు. సాయంత్రం 4గంటల సమయంలో అతడిని మందలించిన కుటుంబ సభ్యులు, అతడి వద్ద ఉన్న సెల్ఫోన్ను తీసుకు న్నారు. దీంతో మనస్తాపం చెంది ఇంట్లోని చివరిగదిలోకి వెళ్లి ఉ రేసుకున్నాడు. ఆలస్యంగా గుర్తించిన కుటుంబ సభ్యులు ఆ బాలుడుని ప్రభుత్వ వైద్య శాలకు తరలించగా అప్పటికే బాలుడు చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు.

## ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ



ఇబ్రహీంపట్నం , జూలై 21 (ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని వర్ష కొండ ప్రైమరీ స్కూల్, లో ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్ మరియు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పొనుకంటి చిన్న వెంకటి, మరియు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణంరాజు, ఉపాధ్యాయురాలు శ్రీదేవి, మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కి వినతి పత్రం



శేరిలింగంపల్లి - ప్రజాపాలన /జూలై 21 :శేరిలింగంపల్లి పరిధిలోని మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో జరుగుతున్న పలు అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని గురువారం జర్నలిస్ట్ బృందం జోనల్ కమిషనర్ శంకరయ్య సార్‌కు పత్రాన్ని అందజేశాము. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ అక్రమ కట్టడాలను నిర్మించుకుంటూ పోతుంటే తమ దృష్టికి వచ్చిన అక్రమం కట్టడం అని రుజువైతే ఎంతటి వారైనా అట్టి కట్టడాలపై చర్య లు తప్పనిసరిగా తీసుకుంటా మని తెలిపారు. ఆయా పత్రికలలో వచ్చిన అక్రమ కట్టడాలపై వార్తలతోపాటు జర్నలిస్ట్ బృందం ఇచ్చిన ఫిర్యాదును తక్షణమే సంబంధిత విభాగాలకు పంపించి ఒకటి రెండు రోజులలో చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు జోనల్ కమిషనర్ శంకరయ్య సార్ తెలియ జేశారు. అక్రమ కట్టడాలపై ఫిర్యాదును అందజేసిన వారిలో శేర్లింగంపల్లి జర్నలిస్ట్ బృందం పాల్గొన్నారు.

# ఈ భూములు మీవే.. పోరాటం చేయండి

### 8 ఏళ్లుగా కేసీఆర్ ఒక్క ఎకరాకు కూడా పట్టా ఇవ్వలేదు

### వైఎస్సార్ బ్రతికి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు

### కోయ పోష గూడెం పోడు రైతులతో వైఎస్ షర్మిల



మంచిర్యాల బ్యూరో, జులై21, ప్రజాపాలన:గత 8 ఏళ్లుగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్క ఎకరాకు కూడా పట్టా ఇవ్వలేదు, ఈ భూములు మీవే పోరాటం చేయండి మీకు అండగా ఉంటాను అని పోడుభూముల పట్టాలకోసం పోరాటం చేస్తున్న ఆదివాసీ గిరిజనులకు బరోసా ఇచ్చారు వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల. గురువారం మంచిర్యాల జిల్లా దండెపెల్లి మండలం కోయపోచం గూడెంలో సాగు భూముల పట్టాల కోసం పోరాటం చేస్తున్న ఆదివాసీ గిరిజనులను ఆమె కలిశారు. పోడుభూముల పట్టాలకోసం చేస్తున్న పోరాటం లో జైలుకె ల్లిన గరిజన మహిళలను ఓదార్చారు. స్థానికంగా జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు అని చూడకుండా తమను బట్టలు ఊడదీసి కొట్టారంటూ గిరిజనులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ 2002 నుంచి గిరిజనులు పోడు భూములను సాగు చేసుకుంటున్న ఇప్పటి వరకు పట్టాలు ఇవ్వక పోవడం దారుణం అని అన్నారు. వైఎస్సార్ బతికి ఉంటే వీరికి పట్టాలను చేతుల్లో పెట్టే వారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఓట్ల కోసం అబద్ధపు హామీ లు ఇస్తాడని విమర్శించారు.

**పోడు చట్టాలు మార్చాలట**

ఈ భూములు మావి అని 52 కుటుంబాలు ప్రతి ఏడాది పోరాటం చేస్తున్నారన్న ఆమే పోడు భూముల పట్టాలు అడిగితే గొడ్డలి తో నరికేస్తరా..? జైల్లో పెట్టి మహిళలను చిత్ర హింసలకు గురి చెస్తారా అంటు మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో ఆడవారికి కనీసం రక్షణ లేదని పేర్కొన్నారు. మనుషులు ఉండే సమాజం అని కూడా సర్కారుకు సోయి లేదా అని అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇస్తామని కేసీఅర్ హామీ ఇచ్చారు కదా..! కుర్చీ వేసుకొని కూర్చొని పట్టాలు ఇస్తామని అన్నారు కదా..! మరి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇప్పుడు పోడు చట్టాలు మార్చాలని కేసీఆర్ చెప్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ ఇదే చట్టం తోనే పోడు భూములకు పట్టాలు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరి వికాసం పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలి

**ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి వరుణ్ రెడ్డి**



ఆసిఫాబాద్ జిల్లా జూలై21(ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలో గిరి వికాసం పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసి అర్హులందరికీ అందించే విధంగా జరుగుతుందని సమగ్ర గిరిజనాభివృద్ధి ప్రాజెక్ట్ అధికారి వరుణ్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరములో జిల్లా అదనపు కలెక్టర్ జోహార్ చాహత్ బాజ్ పాయి తో కలిసి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గిరిజన రైతులకు వ్యవసాయ సాగుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, బోరు బావులకు ఎస్ హెచ్ పి మోటార్లు, వ్యవసాయ బావులకు పంపుసెట్లు, వైల్డ్ లైఫ్ గ్రామాలలో సోలార్ పంపు సెట్లు, కల్పించడంతోపాటు గిరి వికాసం పథకం కింద అర్హులైన వారికి నూతన బ్లాకులను పూర్తి చేయాలని తెలిపారు. భగీరథ పథకం కింద ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చూడాలన్నారు. వరదలకు దెబ్బతిన్న పైపులైన్ల కు మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, గర్భిణీలు, బాలింతలు,పిల్లలకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు. మన ఊరు - మన బడి, కార్యక్రమములో మొదటి విడతగా ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, సంక్షేమ అధికారి, మిషన్ భగీరథ, విద్యుత్ శాఖ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆపన్న హస్తం అందించిన బీసీ వెల్ఫేర్ గురుకుల ఉపాధ్యాయ బృందం



బోనకల్, జులై 21 ప్రజా పాలన ప్రతినిధి: టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వరద బాధితులు సహాయార్థం విరాళాలు, దుస్తువులు, వస్తు సామాగ్రిని సేకరించడం జరుగుతుంది. ఈ సేకరణలో భాగంగా బీసీ వెల్ఫేర్ ఎర్రుపాలెం గురుకుల ఉపాధ్యాయ బృందం తరుపున సుర్ణలతగారు, బీసీ వెల్ఫేర్ ఖమ్మం ఉపాధ్యాయ బృందం తరపున జహీదా, బీసీ వెల్ఫేర్ గురుకుల బోనకల్ ఉపాధ్యాయ బృందం తరపున లెవెన్ సేకరించిన దుస్తులను గురువారం నాడు టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీకి అందించడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతురామకృష్ణ, మాట్లాడుతూ ఉపాధ్యాయులు సామాజిక స్పృహతో దుస్తులను అందించడం అభినందనీయమని, సమాజంలోని ప్రతి ఒక్కరు వరద బాధితులకు ఆపనహస్తం అందించాలని అన్నారు. బీసీ వెల్ఫేర్ ఉపాధ్యాయులు అందించిన దుస్తులను ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా ఉపాధ్యాయుల నుండి స్వీకరిస్తున్న విరాళాలను సైతం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు బి ప్రీతం, మండల నాయకులు ఎం సి ఆర్ చంద్ర ప్రసాద్, పి గోపాల్ రావు, ఆర్ శ్రీనివాసరావు, బీసీ వెల్ఫేర్ రాష్ట్ర నాయకులు లెవిన్, అన్నం నాయుడు, చలపతి రావు, నాగభూషణం, రవికుమార్, అశోక్ , భవాని, ప్రవళిక, నరేష్, శివకృష్ణ, బాబురావు , శ్రీను తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |


## ప్రజా సమస్యలపై సిపిఎం దశలవారి పోరాటం



మధిర రూరల్ జులై 21 ప్రజా పాలన ప్రతినిధి మధిర పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సిపిఎం పార్టీ దశల వారి ఉద్యమం చేపడుతుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పేర్కొన్నారు. గురువారం స్థానిక బోడెపుడి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇస్తానని చెప్పిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది ఏళ్లలో పట్టణంలో ఒక్కరికి కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదన్నారు. పట్టణంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ ఇళ్ళు రెండు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి పేదలకు అందజేయాలన్నారు. లేని పక్షంలో పేదల చేత సీపీఎం ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించే ప్రదేశంలో గుడిశలు వేపిస్తామని ఆయన అన్నారు. మిషన్ భగీరథ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని రహదారులన్ని ధ్వంసం అయ్యాయని తక్షణమే రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. అదేవిధంగా పట్టణంలో డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయాలని, ఖాళీ స్థలాల్లో పెరిగిన చెట్లను తొలగించాలన్నారు. మడుపల్లిలో లెదర్ పార్కు ఏర్పాటు చేయాలని, పట్టణంలో తొలగించిన బడ్డీ కొట్ల చిరు చిరువ్యాపారులకు జీవనోపాధి కోసం ప్రభుత్వ స్థలాల్లో దుకాణాలు ఏర్పాటు చేయాలన్నారు. మెయిన్ రోడ్డులో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు పాపినేని రామ నర్సయ్య, మండవ పనీంద్ర కుమారి, రాధ కృష్ణ, పడి కంటి మురళి, పెంటి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందాళ ..



పాలేరు జూలై 21 ప్రజాపాలన ప్రతినిధి నేలకొండపల్లిమండల పరిషత్ కార్యాలయంలో గురువారం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఎస్సీ కార్పోరేషన్ చెక్కులను పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం మొక్క ను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేవ. పథకాలు కొనసాగిస్తుందని పేర్కొన్నారు. పేదల ప్రభుత్వం అన్నారు. కార్పోరేషన్ ద్వారా రుణం పొందిన లబ్దిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య,జిల్లా పరిషత్ వైస్చర్మన్ మరికంటి ధనలక్ష్మి, చెరుకు అభివృద్ధి మండలి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, సర్పంచ్ సంఘం మండలాధ్యక్షుడు గండు సతీష్, పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నాం బ్రహ్మయ్య, వజ్జా శ్రీనివాసరావు, వివిధ పంచాయతీ సర్పంచ్లు, ఎంపిటీసీలు,సొసైటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలి

**దాడికి పాల్పడిన నిందితున్ని కఠినంగా శిక్షించాలిలివైఎస్ఆర్ టిపి దళిత విభాగం జిల్లా అధ్యక్షుడు మద్దెల**



మధిర జులై 21 ప్రజా పాలన ప్రతినిధి భారత్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని రిటైర్డు సిఐ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ దళిత విభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ మద్దెల ప్రసాద రావు కోరారు. ఖమ్మం జడ్పీ సెంటర్లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయాలని ప్రయత్నించిన ఉన్మాదిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఖమ్మం జడ్పీ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాలు అంబేద్కర్ సంఘాలు మాల విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ దళిత విభాగం జిల్లా అధ్యక్షులు మద్దెల ప్రసాదరావు మాట్లాడుతూ పట్టపగలు అందరూ చూస్తుండగా ఒక ఉన్మాది ఖమ్మం జడ్పీ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహన్ని కర్ర తీసుకొని కొడుతూ ధ్వంసం చేసేందుకు ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. అటువంటి ఉన్మాదిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రపంచ దేశాలు సైతం ఎంతో గౌరవిస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలను కొంతమంది సంఘవిద్రోహ శక్తులు ధ్వంసం చేయటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాజకీయ చైతన్యవంతమైన ఖమ్మం జిల్లాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానాన్ని మేధావులు రాజకీయాలకతీతంగా నాయకులందరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు అంబేద్కర్ సంఘాల నాయకులు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు

## ముస్లింల పీర్లచావిడి వితరణ అందించిన సర్పంచ్ గండు సతీష్



పాలేరు జూలై 21 ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లిముస్లింల అభ్యున్నతి కోసం తాను పాటు పడుతానని సర్పంచ్ సంఘం మండలాధ్యక్షుడు గండు సతీష్ పేర్కొన్నారు. మండలం లోనికోరట్లగూడెంలో నూతనంగా నిర్మిస్తున్న పీర్లచావిడి నిర్మాణానికి గురువారం రూ. 25 వేల వితరణ ను అందించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముస్లింల కోసం అనేక పథకాలు ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. తన వంతుగా కూడ సహకారం నుఅందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీఉప సర్పంచ్ వాసంశెట్టి నాగేశ్వరరావు, వార్డు సభ్యులు షేక్ లాల్పాషా. జాగీర్పాషా, చిన్న లాల్పాషా, ఫయాజ్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## ఎలుగందుల



**బిఎస్. రాములు**
**సామాజిక వేత్త**
**బిసి కమీషన్ మాజీ చైర్మన్**

ఆనాడు మానేరులో మునుగుతాయని ప్రభుత్వం ప్రకటించిన ఊర్లు. 1. సంగెం, 2. హస్నాపురం, 3. కొండాపురం, 4. యాస్వాడ, 5. గన్నేరువరం, 5. ఎలుగందుల, 7. ఖాజీపురం, 8. చింతకుంట, 9. ముస్తులాపురం, 10. మానువాడ, 11. మల్లాపురం, 12. పొత్తూరు, 13. కటుకూరు. ఈ గ్రామాల ప్రజల జీవితాలు సంక్షోభంలో మునిగిపోయాయి. ఎప్పుడూ మానేరులో మునిగిపోతావెూ తెలియదు. అలాంటి గ్రామాలన్నీ హాస్టల్ విద్యార్థుల కోసం పర్యటించాను.

***కాలువ పూడికతీత:***

మానేరు నది ఎగువ ప్రాంతం నుంచి ఎలుగందుల పొలాలకు నీరు మళ్లించి ఒక చిన్న కాలువ తీసేవారు. ప్రతి వర్షాకాలం ఆ కాలువ పూడిక తీయాలి. ఇంటికి ఒకరుచొప్పున వెళ్లి పూడిక తీస్తారు. ఇంట్లో మగవారు లేనప్పుడు కూలి మనిషిని పెడతారు. ఈ కాలువ నీళ్లనే ఇంటికి కూడా తెచ్చుకుంటారు. సాధారణంగా మానేరు నది దాకా వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సిన అవసరం ఉండదు. బాగా ఎండాకాలంలో మాత్రమే మానేరు నదిలోకి వెళ్లి చెలిమలు తోడి నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తున్నది. ఊళ్లో బావులు ఎండిపోతాయి. ఉప్పునీళ్ళ బావులు ఉంటాయి.

***కరిగిపోతున్న కొండలు:***

ఎలుగందుల చుట్టూతా కొండలు, గుట్టలు. అప్పుడప్పుడే ఎలుగందులకు పడమర దిక్కున కంకర మిషన్లు వెలిశాయి. బండలు కొట్టి చిన్న రాళ్లు చేసి, కంకర మిషన్లో వేసి కంకర చేసేవారు. ఈ కంకర కరీంనగర్‌లో భవన నిర్మాణాలకు జారగొట్టేవారు. కంకర మిషన్ల వద్ద పొగలాగా కంకర దుమ్ము లేసేది. అక్కడ పనిచేసేవాళ్లకు శ్వాసకోశ రోగాలు వచ్చేవి. ఆ కంకర దుమ్ము పీల్చి పీల్చి ఊపిరితిత్తులు క్రమంగా గడ్డ కడతాయని అనుకునేవాళ్లం. ఇప్పుడు కంకర మిషనే కాదు. లక్షలాది టన్నుల రాళ్లను తొలిచి సైజులు చేసి గుట్టలను మాయం చేసి ఎక్కడికో తరలిస్తున్నారు. ఆ రాళ్ళను కోసి గ్రానైట్ రాళ్లుగా ఇళ్లల్లో, భవనాల్లో వాడకానికి, గుళ్ళల్లో వాడకానికి ఉపయోగిస్తున్నారు.

***నాటి ఎలుగందుల:***

1975 డిసెంబర్‌లో నేను ఎలుగందులకు వెళ్లేనాటికి రోడ్డు సరిగ్గా ఉండేది కాదు. ఒక ప్రైవేటు బస్సు ట్రిప్పులు కొడుతుండేది. పది కిలోమీటర్ల ప్రయాణం అందులో గంట పట్టేది. కరీంనగర్‌నుండి కిరాణా జనరల్ సామాను నేడు ఫోర్ వీలర్, ఆటో ట్రాలీలపై తెప్పించుకున్నట్టు నాడు ఎడ్లబండిపై సరుకులు ఎలుగందులకు తెచ్చుకునేవారు. ఇప్పుడు మొత్తం ఊరు మునిగిపోలేదు. సగం ఊరు మునిగింది. మిగతా సగం ఊరు ఎత్తుగడలపై కొత్త ఇల్లు వెలిచాయి. ఊరు మునిగిపోతుందని ఎలుగందులలో ప్రభుత్వం హాస్టల్ బల్డింగ్ కట్టడం ఎందుకని అధికారులను అడిగాను. ఆ మాట రాతపూర్వకంగా ఆధారాలతో తీసుకువచ్చి ఇవ్వమన్నారు. ఎవరు అలా రాసి ఇవ్వలేదు. ఎలుగందులలో ప్రభుత్వ హాస్టల్ బిల్డింగ్ నిలిచి ఉంది. వాస్తవాలకు పుకార్లకు మధ్య ఇంత వ్యత్యాసం ఉంటుంది. పుకార్లు బాగా భయపెడతాయి. ఎమర్జెన్సీలో వ్యాపించిన పుకార్లు బాగా భయపెట్టేవి. అలాంటి భీతావహ వాతావరణంలో ఎలుగందులకు తొలి ఉద్యోగం కోసం పయనమయ్యాను.

**(మిగతాభాగం రేపటి సంచికలో..)**

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తాం



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధి :కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ కి ఈడి నోటీసులు పంపి, అక్రమ కేసులు పెడుతున్నందుకు నిరసనగా ఈరోజు గురువారం టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ ఇందిరాగాంధీ విగ్రహం నుండి ఈడి ఆఫీస్ వరకు చేపట్టిన భారీ నిరసన ర్యాలీకి ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాలుగు మండలాలు నాలుగు మున్సిపాలిటీల నుంచి పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.




## మున్సిపల్ కమిషనర్ అభివృద్ధికి సహకరించని ఎండి యూసుఫ్

**ఇబ్రహీంపట్నం చైర్ పర్సన్ కప్పరి స్రవంతి**



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కమిషనర్ యూసూఫ్ ఒక నియంతలా వ్యవహరిస్తూ తనకు నచ్చినట్టుగా ప్రవర్తిస్తున్నారని చైర్ పర్సన్ కప్పరి స్రవంతి నిరసనతో తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. మున్సిపల్ అభివృద్ధికి సహకరించని కమిషనర్ ఎండి యూసుఫ్ ను వెంటనే తొలగించాలని చైర్ పర్సన్ డిమాండ్ చేశారు. కమిషనర్ తీరును వ్యతిరేకిస్తూ మున్సిపాలిటీ చైర్ పర్సన్ చాంబర్ లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు నెల రోజులుగా విధుల్లోకి హాజరుకాకుండా పట్టణసమస్యలను పక్కనబెట్టి సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని ఎప్పుడో ఒకసారి వచ్చి హాజరైనట్టుగా సంతకాలు పెట్టి వెళ్తున్నారని ఆరోపించారు. వర్షాలు పడుతున్న సమయంలో అందుబాటులో ఉండకుండా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా చరవాణిలో కూడా స్పందించలేదని, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారని చైర్ పర్సన్ స్రవంతి తెలిపారు. నియంతలా వ్యవహరిస్తూ మున్సిపల్ అభివృద్ధికి ఆటంకంగా వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారని చైర్ పర్సన్ కప్పరి స్రవంతి స్రవంతి పేర్కొన్నారు. వర్షాకాలంలో సైతం ఫ్యాగింగ్, 6 నెలల నుంచి విది దీపాలు నిర్వహణ చూడాలని లేదని మున్సిపల్ కమిషనర్ కు ప్రజాసమస్యల పై అవగాహన లేదని వ్యాఖ్యానించారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిక్ జైన్ , సీడీఎంఏ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. ప్రజలకు ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా మున్సిపల్ చట్టాలను ఉల్లంఘిస్తూ ప్రజల ఆస్తులను కూల్చివేతలు చేసి అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని, మిషన్ భగీరథ పనులు తమకు సంబంధం లేదని, అని చెప్పడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ప్రజలు అవస్థలు పడుతున్నా , ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు కనీస సమాచారం ఇవ్వకుండా అవినీతికి పాల్పడుతూ ప్రోట్ కాల్ పాటించకుండా కొంత మంది కౌన్సిలర్ల ను వెంటబెట్టుకొని వసూళ్లకు పాల్పడుతున్నారని కప్పరి స్రవంతి ఆరోపించారు.

## కదం తొక్కిన కాంగ్రెస్ సైన్యం



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధి:ఏఐసీసీ అధ్యక్షురాలు, తెలంగాణ తల్లి సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ గార్లపై ఈడి అక్రమ నోటీసులకు నిరసనగా ఈరోజు హైదరాబాద్, నెక్లెస్ రోడ్డు, ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నుండి బషీర్ బాగ్, ఈడి కార్యాలయం వరకు తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసన ర్యాలీ మరియు ఈడి కార్యాలయం ముందు నిరసన దీక్షకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున 1000 మందికి పైగా కాంగ్రెస్ శ్రేణులతో వెళ్లి ర్యాలీలో పాల్గొని నిరసనను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి మాట్లాడుతూ... సోనియా గాంధీ దేశంకోసం తమ అత్తగారిని, భర్తను కోల్పోయారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఎప్పుడు ఆవిడ ప్రధాన మంత్రి పీఠం ఎక్కలి అనుకోలేదని, దేశం కోసం దేశ ప్రజల శ్రేయస్సు కోసం మరియు పార్టీ కోసం మాత్రమే ఆవిడ ఆలోచించారని ఆయన గుర్తుచేశారు, పదవి పై, డబ్బు పై ఎటువంటి వ్యామోహం లేని ఒక మహా నాయకురాలి మీద కావాలని వారిని అప్రతిష్ట పాలు చేయాలనే ఉద్దేశంతో ఎటువంటి ఆధారాలు లేకుండా, గతంలో మూసివేసిన నేషనల్ హెరాల్డ్ ఇష్యును మోదీ ప్రభుత్వం తీరగదొడి, అక్రమంగా ఈడి నోటీసులు పంపడం సిగ్గుచేటు అన్నారు, నేషనల్ హెరాల్డ్ ఇష్యూ అనేది డబ్బు లావాదేవీలు లేకుండా ఒక సాధారణ రుణం-ఈక్విటీ మార్పిడి అని ఆయన వివరించారు, లావాదేవీలో డబ్బు ప్రమేయం లేనందున, మనీ లాండరింగ్ అనే ప్రశ్న తలెత్తదని, గాంధీ కుటుంబాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు, కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుతం ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే మోదీ ప్రభుత్వం ఇలాంటి సిగ్గుమాలిన పనులు చేస్తుందని ఘాటుగా వ్యాఖ్యానించారు, మోదీ ఇప్పటికీ అయిన తన తప్పును తెలుసుకొని, ఇలాంటి సిగ్గుమాలిన పనులు మానుకోవాలని, గాంధీ కుటుంబానికి క్షమాపణ చెప్పాలని దండెం రాంరెడ్డి డిమాండ్ చేశారు.

## జ్యోతి విద్యాలయ లో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుకలు విద్యార్థి నాయకుల పదవి బాధ్యతల స్వీకరణ




శేరిలింగంపల్లి- ప్రజాపాలన/ జూలై 21 : విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించి దేశానికి సేవ చేయాలని బీహెచ్ఈఎల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ జితేందర్ రెడ్డి అన్నారు. భెల్ టౌన్ షిప్ లోని జ్యోతి విద్యార్థులయ సీబీఎస్ సి హై స్కూల్ లో ఇన్వెస్టిచర్ పేరుతో నిర్వహించిన విద్యార్థి నాయకుల పదవి భాధ్యతల స్వీకరణయోత్సవా కార్యక్రమానికి ఆయన ముఖ్యాతిధిగా విచ్చేసి మాట్లాడుతూ తాము ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి స్కూల్ సిబ్బంది చక్కటి ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని, విద్యార్థులు వృద్ధి లోకి వచ్చి తల్లిదండ్రులకు, స్కూల్ కు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. కస్టమ్స్ అండ్ సెంట్రల్ టాక్స్ సూపరింటెండెంట్ శాంతిశ్రీ మాట్లాడుతూ జ్యోతి విద్యాలయకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, దాన్ని నిజం చేస్తూ విలువలతో కూడిన విద్యాబోధన చేస్తున్న అధ్యాపక బృందాన్నీ అభినందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాలను పెట్టుకుని ఆ దిశగా దూసుకుపోవాలని, అందుకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరీ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక నృత్యరూపకం ఆహూతులను అలరించింది. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం కోసం



నవరత్నాలల్లో భాగమైన ఏమరాల్డ్, గార్నెట్, రూబీ, సఫైయర్ గ్రూపులను తయారు చేసి, లీడర్లను, క్యాప్టెన్.లను ఎంపిక చేసి వారికి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్, ఫాదర్ ఆంబ్రోస్ బెక్, సీనియర్ డిజిఎం, ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ సురణ్ ప్రసాద్, భెల్ ఎస్టేట్ ఆఫీసర్ శశికిరణ్, ఫణిదర్, పి ఈ టి లు బాలు, వేణుగోపాల్, పూర్వ విద్యార్థులు బీచ్ వాలీబాల్ ఇండియన్ టీమ్ క్యాప్టన్ కృష్ణ%శీ%రాజు, బాస్కెట్ బాల్ క్రీడాకారిణి పూర్ణిమ రాఘవేందర్, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్ శాశ్వత భవనానికి కృషి :ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి





మేడిపల్లి, జూలై21 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ ప్రెస్ క్లబ్ శాశ్వత భవనానికి కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మల్కాజ్గిరి ఏసీపీ నరేష్ రెడ్డి, ఉప్పల్ పోలీస్ స్టేషన్ సిఐ గోవింద్ రెడ్డి పాల్గొని ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఉప్పల్ ప్రెస్ క్లబ్లో పాత్రికేయ మిత్రులకు తెరాసా సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ అధ్వర్యంలో జర్కిన్లు (రెయిన్ కోట్)లను ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఏసిపి నరేష్ రెడ్డి, సిఐ గోవిందా రెడ్డి, ట్రాఫిక్ సిఐ పార్ధా సారథి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి.వెంకట్రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.నరోత్తం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వి.తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎం. సురేష్ కుమార్, పి సాగర్, ఏ.వి. శ్రీధర్ రావు, కోశాధికారి ఆర్ యాదగిరి గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శులు ఎం అశోక్, సంయుక్త కార్యదర్శులు జి.శివాజీ, గుత్తి శేఖర్, సలహాదారులు కె. చంద్రమౌళి, డి.సురేష్, పల్లా మహేందర్ రెడ్డి, కే. రాజు, శ్రీశైలం,కే. శ్రీనివాస్, వి కిషోర్, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నల దేవేందర్ రెడ్డి, తెరాసా సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, బాన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఉప్పల్ డివిజన్ తెరాసా పార్టీ అధ్యక్షుడు వేముల సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వట్టి వాగు కాలువ పూడిత తీయించాలి: కలెక్టరేట్ ఎదుట రైతుల ధర్నా



ఆసిఫాబాద్ జిల్లా జూలై20 (ప్రజాపాలన, ప్రతినిధి) : మండలంలోని వట్టి వాగు కాలువలో మట్టి పేరుకుపోవడంతో చివరి ఆయకట్టు వరకు నీళ్లు రావడం లేదని ఆయకట్టు దారులు ఎంపీపీ అరిగేల మల్లికార్జున్ తో కలిసి బుధవారం ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడించి అక్కడి నుండి ర్యాలీగా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు గత సంవత్సరం వట్టి వాగు కాలువలోని మట్టి పూడిక తీస్తూ ఒక చోట తీర్చాలని దీంతో నీళ్లు రావడం లేదన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన ఆలోచించి భూముల్లో వరి పంట వేయలేదని కారణం అధికారుల నిర్లక్ష్యమే అని ఆరోపించారు. కాలువలలో పేరుకుపోయిన మట్టిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో అప్ప పెల్లి సర్పంచ్ బాబురావు, సింగిల్విండో చైర్మన్ అలీ బిన్ ఆహ్మద్, గంధం శ్రీనివాస్, సర్పంచ్ భీమేష్, రైతులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది

**ఎంపిపి అరిగెల మల్లికార్జున**



ఆసిఫాబాద్ జిల్లా జూలై20 (ప్రజాపాలన, ప్రతినిధి) : క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ తెలిపారు. గిరిజన క్రీడాకారిణి కరీనా వచ్చే నెలలో జరిగే వరల్డ్ యూత్ ఉమెన్ హ్యడ్ బాల్ చాంపియన్షిప్ పోటీలకు ఎంపిక కాగా బుధవారం ఆమెను జిల్లా విద్యాశాఖ అధికారి మన్నెమ్మ తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కరీనా మంచి ప్రతిభ కనపరచి జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. తన పరిస్థితి తెలుసుకొని ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా కలెక్టర్ తో పాటు ఎమ్మెల్యే ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థికి రూ 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కడతల రాజేష్, అరవింద్, ప్రిన్సిపాల్ రమ్య లక్ష్మి, గంధం శ్రీనివాస్, పెంటయ్య పాల్గొన్నారు.

## 24న కెవిపిఎస్ ద్వితీయ మహాసభలు జయప్రదం చేయండి

**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్**
**కమాన గ్రామంలో కరపత్రాల విడుదల**



ఆసిఫాబాద్ జిల్లా జూలై21(ప్రజాపాలన ప్రతినిధి) : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కేబీ జిల్లాలో ద్వితీయ మహాసభలు ఈ నెల 24న జిల్లా కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో జరుగనున్నట్లు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం దినకర్ తెలిపారు. గురువారం వాంకిడి మండలంలోని కమాన గ్రామములో జిల్లా మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 150 మంది ప్రతినిధులతో జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల సంక్షేమం అభివృద్ధికి అనేక పథకాలకు వాగ్దానాలు చేసి నీటికి ఒకటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. కేంద్ర మనువాద ప్రభుత్వం భారత రాజ్యాంగానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, రిజర్వేషన్లు తొలగించే కుట్ర జరుగుతుందని అన్నారు, విద్య ఉపాధి వైద్యం కొరకై మహాసభల్లో చర్చించి ఆందోళనా పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు తేమాజీ, తిరుపతి, శేఖర్, యశ్వంత్ రావు, జయంత్ రావు, మనోహర్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ.శ్రావణి



జగిత్యాల, జూలై 21 ( ప్రజాపాలన ప్రతినిధి ): జగిత్యాల జిల్లా కలెక్టర్ గుగులోతు రవి జన్మదినాన్ని పురస్కరించుకొని క్యాంప్ కార్యాలయం లో మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ.శ్రావణిప్రవీణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. వారితో పాటు వైస్ చెర్మెన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్స్ పంబల రాము, బొడ్ల జగదీష్, చుక్క నవీన్, జుంబర్తి రాజు కుమార్, వొద్ది లత, దాసరి లావణ్య, సిరికొండ పద్మ, కూతురు పద్మ.నాయకులు దాసరి ప్రవీణ్, వొద్ది రాము శుభాకాంక్షలు తెలిపినారు.



# సూపర్ సీనియర్లకు మరో హీరో తోడు కావలెను..!



'ఆచార్య' తర్వాత మెగాస్టార్ చిరంజీవి మూడు చిత్రాలను సెట్స్ మీదకు తీసుకొచ్చారు.. నాలుగో ప్రాజెక్ట్ ని అధికారికంగా ప్రకటించారు. ఇటీవలే ఇదో సినిమా గురించి హింట్ ఇచ్చారు. అయితే ఈ లైనప్ లో కొన్ని సినిమాలలో చిరు సోలోగా కాకుండా తోడుగా మరో హీరో కూడా ఉండటం గమనార్హం. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఆచార్య' సినిమాలో చిరంజీవి తోపాటుగా తనయుడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూడా నటించిన సంగతి తెలిసిందే. అలానే మోహన్ రాజా దర్శకత్వంలో చేస్తున్న 'గాడ్ ఫాదర్' సినిమాలో బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ కీలక పాత్ర పోషించారు. చిరంజీవి మరియు కేఎస్ రవీంద్ర (బాబీ) కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'వాల్తేరు వీరయ్య' చిత్రంలో ఓ ఇంపార్టెంట్ రోల్ కోసం మాస్ మహారాజా రవితేజను తీసుకున్నారు. ఇటీవలే రవితేజ కూడా షూటింగ్ లో జాయిన్ అయ్యారు. అయితే ఇప్పుడు షూటింగ్ దశలో ఉన్న 'భోళా శంకర్' సినిమాలోనూ మరో హీరోని భాగం చేస్తారని టాక్ నడుస్తోంది. మెహర్ రమేష్ దర్శకత్వంలో చిరంజీవి – తమన్నా భాటియా జంటగా నటిస్తున్న సినిమా 'భోళాశంకర్'. ఇందులో చిరు సోదరిగా కీర్తి సురేష్ కనిపించనుంది. అయితే ఇప్పుడు ఈ చిత్రంలో మరో హీరోని భాగం చేయాలని చూస్తున్నారని.. దీని కోసం నితిన్ – నాని వంటి యువ హీరోలను తీసుకుకోవాలని చూస్తున్నట్లు రూమర్స్ వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో టాలీవుడ్ సూపర్ సీనియర్ హీరోలలో ఒకరైన చిరంజీవి.. ఇకపై ప్రతీ సినిమాకు ఎవరో ఒక హీరోని తోడుగా తీసుకుంటారేమో అనే కామెంట్స్ సోషల్ మీడియాలో వస్తున్నాయి. వాస్తవానికి తెలుగులో పాన్ ఇండియా సినిమాలు మరియు మల్టీస్టారర్ చిత్రాల సందడి మొదలైన తర్వాత పలువురు స్టార్స్ ని ఒకే సినిమాలో చూపించడానికి ఫిలిం మేకర్స్ ఆసక్తి కనబరుస్తున్నారు. స్టార్ హీరోలు సైతం మరో హీరోతో స్క్రీన్ షేర్ చేసుకోడానికి రెడీగా ఉంటున్నారు. కొందరు కథకు అవసరం కాబట్టి ఇలా చేస్తుంటే.. మరికొందరు బిజినెస్ మరియు క్రేజ్ కోసం ఇతర హీరోలతో స్పెషల్ రోల్స్ చేయిస్తున్నారు. చిరంజీవి విషయానికొస్తే.. 'సైరా నరసింహారెడ్డి' పాన్ ఇండియా మూవీ కాబట్టి అమితాబ్ బచ్చన్ – విజయ్ సేతుపతి – సుదీప్ వంటి స్టార్స్ ని తీసుకోవాల్సి వచ్చింది. ఇక 'గాడ్ ఫాదర్' లో సల్మాన్ కోసం స్పెషల్ గా ఆ పాత్రని డిజైన్ చేయలేదు. ఒరిజినల్ వర్షన్ 'లూసిఫర్' చిత్రంలో ఉన్న క్యారక్టరే అది. అలానే బాబీ సినిమాలో మరో పాత్రకు చోటు ఉంటుందని మొదటి నుంచీ వార్తలు వస్తూనే ఉన్నాయి. ఇప్పుడు 'భోళాశంకర్' విషయంలో వస్తున్న రూమర్స్ ఎంతవరకు నిజమనేది చూడాలి. చిరంజీవి ఒకేసారి రెండు మూడు సినిమాలో ఇతర హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకోవడం వల్ల ఎక్కువగా ఫోకస్ అయింది కానీ.. అక్కినేని నాగార్జున – వెంకటేష్ దగ్గుబాటి – పవన్ కళ్యాణ్ వంటి హీరోలు కూడా ఇతర హీరోల సపోర్ట్ తీసుకుంటూ వస్తున్నారు. 'వెంకీమామ' చిత్రంలో మేనల్లుడు నాగచైతన్య తో కలిసి నటించిన వెంకీ.. 'ఎఫ్ 2' 'ఎఫ్ 3' వంటి సినిమాల్లో వరుణ్ తేజ్ తో స్క్రీన్ పంచుకున్నారు. 'బంగార్రాజు' లో తనయుడు చైతూతో కలిసి నటించిన నాగ్.. ఇంతకముందు పలు చిత్రాలలో ఇతర హీరోలతో నటించారు. 'గోపాల గోపాల' 'భీమ్లా నాయక్' వంటి సినిమాలలో పవన్ తో పాటుగా మరో హీరో పాత్ర కూడా ఉంటుంది. ఇలా పాపులర్ స్టార్స్ కలిసి నటించిన సినిమాలు చాలానే ఉన్నాయి. అయితే ఇప్పుడున్న సూపర్ సీనియర్ హీరోలలో ఒక్క నందమూరి బాలకృష్ణ మాత్రం వేరే హీరోని తీసుకోకుండా.. ద్విపాత్రాభినయం చేస్తూ ముందుకు వెళ్తున్నారు. రాబోయే రోజుల్లో బాలయ్య కూడా మరొకరిని తోడుగా తీసుకుంటారేమో చూడాలి.

# నెపోటిజంపై రౌడీ ఇండైరెక్ట్ పంచ్ వేశాడా?



ప్రతీ రంగంలో ప్రధానంగా వినిపిస్తున్న మాట నెపోటిజమ్ (బంధుప్రీతి). టాలెంట్ వున్న వాళ్లని కాకుండా వారసులి మాత్రమే పైకి తీసుకురావడం అనేది ప్రతీ రంగంలో అనాదిగా జరుగుతున్నదే. ఇది ప్రస్తుతం రాజకీయాల్లో.. సినిమా ఇండస్ట్రీల్లో ఇది ప్రధాన చర్చగా మారుతోంది. ప్రతీ సారి దీనిపై అనేక రకాలుగా చర్చ జరుగతూనే వుంది. ఆ మధ్య అల వైకుంఠపురములో మూవీ ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ గా నిలిచిన సందర్భంలో దీనిపై హీరో అల్లు అర్జున్ ఆసక్తికర వ్యాఖ్యలు చేయడంతో మరో సారి టాలీవుడ్ లో నెపోటిజమ్ పై చర్చ జరిగింది. అల వైకుంఠపురములో మూవీ థాంక్స్ మీట్ లో అల్లు అర్జున్ నెపోటిజంపై ఆసక్తికర కామెంట్ లు చేశారు. ఒకే ఫ్యామిలీ నుండి వరుసగా హీరోలు రావడం.. ఇండస్ట్రీని హైజాక్ చేస్తున్నారనే కామెంట్స్ చేశారు. దానికి నెపోటిజం అనే నెగెటివ్ పేరుందన్నారు. దీనికి ఓ ఉదాహరణ కూడా చెప్పారు. ఒక పూజారి తన జీవితం మొత్తం దేవుడికి అంకితం చేశాడు. వాళ్ల కొడుకు కూడా చేశాడు. వాళ్ల మనవడు చేశాడు. మేం కూడా ప్రేక్షక దేవుళ్లకు జీవితం అంకితం చేస్తున్నాం. మా తాత చేశాడు. నేను కూడా చేస్తున్నా.. ఇది నెపోటిజం అనుకుంటే యస్.. వేం ఉన్నంతకాలం ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేస్తూనే వుంటాం అని నెపోటిజం వార్తలపై ఘాటుగా స్పందించారు. తాజాగా ఇదే నెపోటిజంపై రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కామెంట్ లు చేయడం ఆసక్తికరంగా మారింది. విజయ్ దేవరకొండ నటించిన లేటెస్ట్ యాక్షన్ ఎంటర్ టైనర్ లైగర్. పూరి జగన్నాథ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ మూవీతో విజయ్ దేవరకొండ బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు. భారీ స్థాయిలో మరిన్ని ప్రత్యేకతలతో రూపొందిన ఈ మూవీ ఆగస్టు 25న వరల్డ్ వైడ్ గా ఐదు భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గురువారం ఈ మూవీ ట్రైలర్ ని విడుదల చేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోకి సుదర్శన్ 35 లో లైగర్ ట్రైలర్ ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న హీరో విజయ్ దేవరకొండ ఔట్ ఆఫ్ ది బాక్స్ తరహాలో తన అభిమానులని ఉద్దేశించిన మాట్లాడిన తీరు నెట్టింట వైరల్ గా మారింది. గుర్తుందారా అసలు మీకు..ఏందిరా ఈ మెంటల్ మాస్.. ఈ రోజు నాకు అసలు ఏం అర్థం కావడం లేదు. మీకు మా అయ్య తెలవదు.. మా తాత తెలవదు.. ఎవ్వరు తెలవదు..రెండేళ్లవుతోంది సినిమా రిలీజై.. ఆ ముందు రిలీజైనది పెద్దగా చెప్పుకునే సినిమా కూడా కాదు..అయినా ట్రైలర్ కి ఈ రచ్చేందిరా నాయనా..!.. మీరు చూపిస్తున్న ప్రేమని మాటల్లో ట్రై చేస్తా.. ఐ లవ్ యూ..ఈ సినిమాని మీకు అంకితం చేస్తున్నా అన్నాడు విజయ్ దేవరకొండ. అంతే కాకుండా ఈ సినిమాలో మీ కోసమే ఆ బాడీ ట్రై చేశా.

ఫైట్స్ చేయడం డ్యాన్సులు చేయడం చేశా. డాన్స్ అంటే నాకు చిరాకు.. అంత డాన్స్ చేశానంటే మా వోళ్లు గర్వంగా ఫీలవ్వాలని ఎంజాయ్ చేయాలని.. చేశా. ఆగస్టు 25 రోజు ఇట్లాంటి సెలబ్రేషన్ ప్రతీ థియేటర్లో జరగాలే.. థియేటర్లన్నీ నిండిపోవాలే.. గ్యారెంటీగా చెబుతున్నా ఆగస్టు 25న ఇండియా షేక్ అవుతుంది. ఆగస్టు 25 న ఆగ్ లగాదేంగే (నిప్పంటిచ్చేద్దాం). ప్రమోషన్స్ సరిగా స్టార్ట్ చేయడం లేదని ముందు మీరు కొంత ఫీలయ్యారు. రావీ ఇప్పుడు చెబుతున్నా బుల్లెట్ దిగిందా లేదా?.. అని ఫ్యాన్స్ ని హోరెత్తించాడు. ఇదిలా వుంటే ఇండైరెక్ట్ గా విజయ్ చేసిన నెపోటిజమ్ వ్యాఖ్యలపై ఎలాంటి కామెంట్ లు వినిపిస్తాయో చూడాలని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి.

# పెళ్లి వార్తలు పూర్తిగా అవాస్తవం: నిత్యామీనన్



అలా మొదలైంది అంటూ తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నిత్యా మీనన్ అతి త్వరలో మలయాళ నటుడితో ఏడు అడుగులు నడవబోతుంది. వీరిద్దరు కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్నారు. వీరి ప్రేమకు ఇరువైపుల పెద్దల నుండి అంగీకారం లభించింది. దాంతో పెళ్లికి సిద్ధం అయ్యారు అంటూ పుకార్లు పెద్ద ఎత్తున షికారు చేస్తున్నాయి. సోషల్ మీడియాలో మరియు మెయిన్ స్ట్రీమ్ మీడియాల్లో కూడా నిత్యా మీనన్ పెళ్లి గురించి పెద్ద ఎత్తున వార్తలు వచ్చిన నేపథ్యంలో అంతా నిజమే అనుకొని ఏకంగా శుభాకాంక్షలు తెలియజేయడం తో పాటు.. ఆ మలయాళ హీరో ఎవరై ఉంటారా అంటూ గూగుల్ చేస్తున్నారు. నిత్యా మీనన్ పెళ్లి తర్వాత సినిమాలు చేస్తుందా లేదా అనే చర్చ కూడా మొదలు అయ్యింది. ఈ సమయంలో ఆపండ్రోయ్ అంటూ నిత్యా మీనన్ రియాక్షన్ ఇచ్చింది. నాకు తెలియకుండానే నా పెళ్లి చేస్తున్నారా.. మీడియా నిజానిజాలు తెలుసుకుని కథనాలు ప్రసారం చేయాలి. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ప్రచారం చేస్తారా? పెళ్లి వార్తలు పూర్తిగా అవాస్తవం. పెళ్లి గురించి ప్రస్తుతానికి ఎలాంటి ఆలోచన లేదని నిత్యా మీనన్ క్లారిటీ ఇచ్చేసింది. నిప్పు లేనిదే పొగ రాదు అంటారు.. మరి నిత్యా మీనన్ కు ఆ హీరో తో ఎలాంటి వ్యవహారం లేకుంటే ఎందుకు పెళ్లి వరకు పుకార్లు వచ్చాయి అనేది కొందరి అనుమానం. ఆ విషయమై నిత్యా మీనన్ మాత్రం స్పందించలేదు. పెళ్లి వార్తలను కొట్టి పారేసిన ఈ అమ్మడు ప్రస్తుతానికి ప్రేమలో కూడా లేను అన్నట్లుగా పేర్కొంది. తెలుగు తో పాటు తమిళం.. మలయాళంలో కూడా ఒకప్పుడు ఫుల్ బిజీగా ఉన్న నిత్యా ఇప్పుడు మాత్రం కాస్త డల్ అయ్యింది. అందుకే పెళ్లి వార్తలు వచ్చాయని అంటున్నారు. నిత్యా మీనన్ తెలుగు లో భీమ్లా నాయక్ సినిమా చేసింది. ప్రస్తుతానికి ఒక లేడీ ఓరియంటెడ్ సినిమాను ఈమె చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

# చందమామ రీ ఎంట్రీకి రెడీ అవుతుందా? రిటైర్మెంట్ ఇస్తుందా?



టాలీవుడ్ లో చందమామ కాజల్ అగర్వాల్ సినీ ప్రస్థానం గురించి చెప్పాల్సిన పనిలేదు. 15 ఏళ్లగా తెలుగు ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది. ఇన్నేళ్లగా చందమామ అంటే ఓ బ్రాండ్ గా వెలిగింది. దాదాపు స్టార్ హీరోలందరి సరసన నటించింది. లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు మినహా హీరోయిన్ గా మాత్రం టాలీవుడ్ ని కొన్నాళ్ల పాటు ఏలింది. కోలీవుడ్ లోనూ ఇదే దూకుడు కొనసాగించింది. ఆ రకంగా తెలుగు..తమిళ భాషలు అమ్మడికి ఎంతో ప్రత్యేకం. అయితే గౌతమ్ కిచ్లు తో ప్రేమ పెళ్లి తర్వాత సినిమాలు తగ్గించింది. కెరీర్ చరమాంకానికి చేరుకుందని ఆ కారణంగానే పెళ్లి చే సుకుందని వదంతు వచ్చినా..కాజల్ కి అవకాశాలు తగ్గింది లేదు. తనకు తానుగానే కావాలనే సినిమాల నుంచి తప్పుకుందని కొన్ని సంకేతాలు చెబుతున్నాయి. వివాహం తర్వాత కాస్త సెలక్టివ్ గా వెళ్లడం మొదలు పెట్టింది. ఈ క్రమంలో అన్ని రకాల సినిమాలకు వెంటనే ఒప్పుకోలేని పరిస్థితులు ఎదురయ్యాయి. ఆ రకంగా కొన్ని అవకాశాలు తాను కాదనుకుంటే ..మరికొన్ని దరి వరకూ చేరి వెళ్లాయి. ఇక గర్భం దాల్చిన తర్వాత సినిమా అనే ప్రపంచానికే దూరమైంది. కేవలం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండటం మినహా సినిమా మాట నోట రాలేదు. ఇక పాపాయికి జన్మనిచ్చిన తర్వాత పూర్తిగా కుటుంబ జీవితానికే అంకితమైంది. ఈ నేపథ్యంలో కాజల్ రీ ఎంట్రీ కి రెడ అవుతుందా? రిటైర్మెంట్ ప్రకటిస్తుందా? అన్న సందేహాలు మొదలయ్యాయి. సినిమాలకు దూరంగా ఉండటం సహా.... వాటిపై అంత ఆసక్తిని చూపించకపోవడంతోనే ఈ సందేహాలు తెరపైకి వస్తున్నాయి. పూర్తిగా బిడ్డ ఆలనా పాలనలో మునిగిపోయింది. వీలైనంత వరకూ ప్రశాంతత కోరుకుంటున్నట్లు కనిపిస్తుంది. అలాగే వ్యాపార రంగంలో స్థిరపడి సెకెండ్ ఇన్నింగ్ న్స్ ని కూల్ గా సాగించాలని ప్లాన్ చేస్తుందని వినిపిస్తుంది. అదే నిజమైతే కాజల్ చెల్లి నిషా అగర్వాల్ దారిని ఎంచుకునే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఇప్పటికే నిషా జ్యూయలరీ...ఫుట్ వేర్ బిజినెస్ లో సక్సెస్ ఫుల్ ఉమెన్ గా కొనసాగుతుంది. కాజల్ పెట్టుబడులు కూడా అందులో ఉన్నాయి. సినిమా రంగంలో రాణించలేని నిషా తో కాజల్ నే ఆ వ్యాపారం ప్రారంభించింది. అటుపై ఆ బిజినెస్ ని నిషా అగర్వాల్ సక్సెస్ చేసింది. అందుకే ఇప్పుడు కాజల్ చెల్లితో కలిసి మరిన్ని వ్యాపారాలు మొదలు పెట్టే దిశగా అడుగులు వేస్తుందని వినిపిస్తుంది. మరోవైపు భర్త గౌతమ్ కిచ్లు కూడా పెద్ద బిజినెస్ మ్యాన్ అన్న సంగతి తెలిసిందే.

# అన్ని భాషల్లో "లైగర్" ట్రైలర్ కి సెన్సేషనల్ రెస్పాన్స్..!

ఎన్నో అంచనాలు నడుమ మన టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా అనన్య పాండే హీరోయిన్ గా నటించిన లేటెస్ట్ చిత్రం "లైగర్" ట్రైలర్ రిలీజ్ అయ్యింది. దర్శకుడు పూరి జగన్నాథ్ సహా హీరో విజయ్ ల కాంబోలో ఒక బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ గా ప్లాన్ చేసిన ఈ సినిమా ఆ అంచనాలను మించే విధంగా ట్రైలర్ ఉండడంతో అన్ని భాషల్లో కూడా ఇప్పుడు సెన్సేషనల్ రెస్పాన్స్ తో దూసుకెళ్తుంది. ఇక ఈ మాసివ్ ట్రైలర్ కట్ కి కేవలం ఈ రెండున్నర గంటల్లోనే 7 మిలియన్ కి పైగా వ్యూస్ అలాగే హాఫ్ మిలియన్ లైక్స్ కి పైగా వచ్చేసాయి. మొత్తానికి అయితే ఈ సినిమాపై హైప్ ఎలా ఉందో చెప్పేందుకు ఇది నిదర్శనం అని చెప్పాలి. ఇక ఈ భారీ సినిమాలో మైక్ టైసన్ కూడా కీలక పాత్రలో నటిస్తుండగా కరణ్ జోహార్ మరియు ఛార్మి నిర్మాణం వహించగా పాన్ ఇండియా లెవెల్లో ఈ చిత్రం ఈ ఆగస్ట్ 25న రిలీజ్ కాబోతుంది.





స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989